# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శుక్రవారం 04 అక్టోబర్ 2024

Digital Edition



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969


# సీఎం కు ఎంపీ ఈటల సవాల్

**ప్రజా గొంతుక డెస్క్**



సీఎం రేవంత్ కు.. మల్కాజిగిరి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. దమ్ము, ధైర్యం ఉంటే ఇద్దరం సెక్యూరిటీ లేకుండా మూసీ పరివాహ ప్రాంతానికి వెళ్లామని, మూసీ పరివాహ ప్రాంత ప్రజలు నిన్ను శభాష్ అంటే రాజకీయాల నుంచి తప్పుకుంటా అని, ముక్కు నేలకురాసి క్షమాపణ చెబుతా అని ఈటల రాజేందర్ సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. ప్రజల చేత ఇంతగా తిట్టించుకున్న నాయకుడు ఎవరు లేరు అని, గర్భిణీ అని చూడకుండా ఇళ్లు ఖాళీ చేయమని బెదిరించారన్నారు ఎంపీ ఈటల. కడుపుమండి మాట్లాడిన పేదలను 5 వేలకు అమ్ముడుపోయారని రేవంత్ అన్నారని, అద్దాల మేడలో కూర్చొన్న రేవంత్ కు అధికారం నెత్తికెక్కిందని ఆయన మండిపడ్డారు.మూసీ ప్రక్షాళన రోడ్ మ్యాప్ ఏంటీ ? డీపీఆర్ ఏంటీ ? అని ఆయన ప్రశ్నించారు. నమామి గంగాకు 2 వేల 500 కిలోమీటర్ల దూరానికి కేంద్రం 20 వేల కోట్లు ఖర్చు చేయలేదని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు ఎంపీ ఈటల. లక్షన్నర కోట్లతో ప్రాజెక్ట్ అంటే మాకు అనుమానాలు వస్తున్నాయని, ఆరు గ్యారంటీల అమలుకు డబ్బులే లేవు అంటున్నారన్నారు. ఆర్థిక వ్యవస్థ నాశనమైందన్న రేవంత్ లక్ష యాభై వేల కోట్లు ఎక్కడనుండి తెస్తున్నారని, కేసీఆర్ కూడా గతంలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడారన్నారు ఎంపీ ఈటల. రేవంత్ అదే తరహాలో వ్యవహరిస్తున్నారని, మోసం అబద్ధానికి మారుపేరు రేవంత్ అని ఆయన వ్యాఖ్యానించారు.

# 2.5 కోట్ల విలువైన వజ్ర కిరీటాన్ని బహుమతి గా..

**ప్రజా గొంతుక డెస్క్**



నవరాత్రులలో మొదటి రోజు కనక దుర్గమ్మ అమ్మవారి అలంకారాలని అనుసరించి.. దుర్గమ్మ బాలా త్రిపుర సుందరీ అమ్మవారి రూపంలో భక్తులకు దర్శనం %ఇశీ% ఇస్తున్నారు. అమ్మవారి దర్శనం కోసం ఉదయం నుంచి భారీ సంఖ్యలో భక్తులు ఎదురుచూస్తున్నారు. కాగా నిర్మలమైన మనసుతో పూజిస్తే కోరిన వరాలు ఇచ్చే భక్తుల పాలిట కొంగు బంగారంగా పిలుచుకునే కనక దుర్గమ్మకు ఓ భక్తులు కోట్ల విలువైన వజ్ర కిరీటాన్ని బహుకరించారుదేశ వ్యాప్తంగా దసరా నవరాత్రి ఉత్సవాలు మొదలయ్యాయి. శక్తి స్వరూపిణి అయిన దుర్గాదేవిని తొమ్మిది రోజుల పాటు నవ దుర్గలుగా వివిధ అవతారాల్లో తన భక్తులతో పూజలను అందుకోనున్నది. అమ్మవారి ఆలయాలు భక్తులతో నిండిపోయాయి. దసరా నవరాత్రుల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విజయవాడలోని ఇంద్రకీలాద్రి కొండపై కొలువైన కనక దుర్గమ్మ ఆలయం వైభవంగా ముస్తాబైంది. దసరా శరన్నవరాత్రి ఉత్సవా వైభవంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రులలో మొదటి రోజు కనక దుర్గమ్మ అమ్మవారి అలంకారాలని అనుసరించి. కనక దుర్గమ్మ బాలా త్రిపుర సుందరీ అమ్మవారి రూపంలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. అమ్మవారి దర్శనం కోసం ఉదయం నుంచే భారీ సంఖ్యలో భక్తులు ఎదురుచూస్తున్నారు. కాగా నిర్మలమైన మనసుతో పూజిస్తే కోరిన వరాలు ఇచ్చే భక్తుల పాలిట కొంగు బంగారంగా పిలుచుకునే కనక దుర్గమ్మకు మహారాష్ట్రకు చెందిన ఓ భక్తుడు కోట్ల విలువైన వజ్ర కిరీటాన్ని బహుకరించాడు

# ప్రధాని మోడీ భక్తుడు మోడీ కిగుడ్ బై..

**ప్రజా గొంతుక డెస్క్**



ప్రధాని మోడీ భక్తుడు, బీజేపీ వీర విధేయుడు మయూర్ ముండే మనస్తాపం చెందాడు. మోడీపై ఉన్న అభిమానంతో రూ. 1.5లక్షలు వెచ్చించి ఆలయాన్ని నిర్మించాడు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. అయితే స్థానిక బీజేపీ నేతల తీరుతో ఇబ్బంది పడుతున్నట్లు వాపోయాడు. దీంతో మయూర్ ముండే కమలం పార్టీకి గుడ్బై చెప్పాడు. 2021లో పూణెలోని ఔంధ్ ప్రధాని మోడీకి మయూర్ ముండే ఆలయాన్ని నిర్మించాడు. జైపూర్ నుంచి తీసుకొచ్చిన ఎర్ర రాయి, పాలరాయితో ఈ గుడిని నిర్మించాడు. భద్రతా కోసం టఫ్ గ్లాస్ను కూడా ఏర్పాటు చేశాడు. ఈ ఆలయ నిర్మాణానికి రూ. 1.5 లక్షలు ఖర్చైంది. ఈ గుడిని ప్రధాని మోడీకి అంకితం చేశాడు. మోడీపై ఉన్న అభిమానంతో గౌరవ చిహ్నంగా ఆలయాన్ని నిర్మించినట్లు ముండే తెలిపాడు. మోడీని తాను ఆరాధిస్తానని చెప్పాడు. ఇతరులు కూడా ఆయన ఆశీర్వాదాలు తీసుకుంటారన్నారు. ఈ వార్త బీజేపీ జాతీయ నాయకులు చేరింది. నిర్మాణాన్ని తొలగించమని చెప్పారన్నారు. దీంతో మోడీ ప్రతిమను ఆలయం నుంచి తొలగించారు.ఇక తాజాగా స్థానిక నాయకులు.. పార్టీ విధేయులకు ప్రాముఖ్యత ఇవ్వకుండా బయట నుంచి వచ్చిన వారికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ముండే వాపోయాడు. దీంతో మనస్తాపం చెంది పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలియజేశారు .

# వారాహి సభలో పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు

**ప్రజా గొంతుక డెస్క్**



తిరుపతిలో వారాహి బహిరంగ సభలో డిప్యూటీ నీ జనసేన అధినేత పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్య చేశారు. కలియుగ దైవానికి అపచారం జరిగితే ఊరుకుంటామా అంటూ పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించమని స్పష్టంచేశారు. 11 సీట్లకు భగవంతుడు కుదించినా బుద్ధిరాలేదంటూ వైసీపీ పై ఫైర్ అయ్యారు.తిరుపతిలో వారాహి బహిరంగ సభలో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కలియుగ దైవానికి అపచారం జరిగితే ఊరుకుంటామా అంటూ పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించమని స్పష్టంచేశారు. 11 సీట్లకు భగవంతుడు కుదించినా బుద్ధిరాలేదంటూ వైసీపీ పై ఫైర్ అయ్యారు. హిందువుగా సనాతన ధర్మాన్ని ఆరాధిస్తానని.. ఇస్లాం, క్రిస్టియన్, సిక్కు, ఇతర మతా గౌరవిస్తానంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం చూపించేది సనాతన ధర్మం.. ప్రసాదంలో అపచారం జరిగింది.. ప్రాయశ్చిత్త దీక్ష చేపడితే అవహేళన చేస్తారంటూ విమర్శించారు. కొందరు సూడో మేధావులు ఇష్టారీతిగా మాట్లాడుతున్నారని.. సనాతన ధర్మాన్ని కొందరు అంతం చేస్తామంటున్నారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. జంతు కొవ్వుతో చేసిన నైవేద్యం శ్రీవారికి పెడతారు.. అవే లడ్డూలు అయోధ్య రామాలయానికి పంపుతారు.. రాముడి విగ్రహావిష్కరణపై రాహుల్ విమర్శలు చేస్తారంటూ ఫైర్ అయ్యారు.

# పేదలపై రేవంత్రెడ్డి ప్రతాపం

**ప్రజా గొంతుక డెస్క్**



పేదలపై సీఎం రేవంత్రెడ్డి ప్రతాపం చూపుతున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్రెడ్డి విమర్శించారు. హైడ్రా పేరుతో కూల్చివేతలు ఆపాలని సీఎంకు విజ్ఞప్తి చేశామన్నారు. నాంపల్లిలోని భాజపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.“గతంలో భారాస ప్రభుత్వం.. మూసీ సుందరీకరణ చేయాలని ఆలోచించింది. ప్రజల నుంచి వ్యతిరేకత రాగానే వెనక్కి తగ్గింది.

# చంద్రబాబు వేధింపులు ఏమి చేయలేవు



**ప్రజా గొంతుక డెస్క్**


చంద్రబాబు వేధింపులు మనల్ని ఏమీచేయలేవని అన్నారు వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి. ఈ వేధింపులు, కేసులు మనకు తాత్కాలికం మాత్రమేనని తెలిపారు. ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. దేవుడు అన్ని విషయాలు చూస్తున్నాడు అనేందుకు తిరుమల లడ్డూ వివాదం ఒక ఉదాహరణగా పేర్కొన్నారు.లడ్డూ విషయంలో విష ప్రచారం చేశారని, వారి ఎల్లోమీడియాను అడ్డంపెట్టుకుని గోబెల్స్ ప్రచారాలు చేశారని మండిపడ్డారు. చంద్రబాబు ఒక అబద్ధాన్ని సృష్టిస్తారని, ఆ అబద్ధాన్ని మార్కెటింగ్ చేసి అమ్మేయగల సమర్థులని విమర్శలు గుప్పించారు. అయినా లడ్డూ వ్యవహారంలో గట్టిగా నిలబడి ప్రజలకు వాస్తవాలు వివరించగలిగామని తెలిపారు. చివరకు చంద్రబాబుకు దేవుడే మొట్టికాయలు వేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.విచ్చలవిడిగా జూదం, క్లబ్బులు పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన జడ్పీటీసీలు, నాయకులతో వైఎస్ జగన్ గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో విచ్చలవిడిగా అవినీతి సాగుతోందని ధ్వజమెత్తారు. ప్రతి గ్రామంలో, నియోజకవర్గాల్లో జూదం, క్లబ్బులు నడుస్తున్నాయని మండిపడ్డారు. ఇసుక, మద్యంల్లో స్కాంలు నడుస్తున్నాయని, స్టాక్యార్డుల్లో పెట్టిన ఇసుక మాయం అయిపోయిందని విమర్శలు గుప్పించారు. మొత్తం స్టాకుయార్డుల్లో నిల్వలను లూటీ చేశారన్న ఆయన.. ఇప్పుడు ఇసుక ఎక్కడ దొరకడం లేదని తెలిపారు. వైఎస్సార్సీపీ పాలనలో ఇసుక ధర కన్నా ఇప్పుడు ధర చాలా ఎక్కువ ఉందన్నారు.అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్నాబడ్జెట్ ప్రవేశపెట్టలేకపోతున్నారంటూ కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పార్టీ నేతలతో సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. “బడ్జెట్ ప్రవేశపెడితే ఏ స్కీమ్కు ఎంత ఇస్తున్నారు, ఇచ్చిన హామీలకు దేనికెంత కేటాయింపులో చెప్పాల్సి ఉంటుంది. అలా చెప్పకపోతే ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తారు. అందుకనే బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు కాలయాపన చేస్తున్నారు” అని వైఎస్ జగన్ దుయ్యబట్టారు.

# ధాన్యం కొనుగోళ్లపై సీఎం కీలక ఆదేశాలు

**ప్రజా గొంతుక డెస్క్**



తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లపైఅధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీ చేశారు. సన్నవడ్లకు ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే, సన్నవడ్లకు రూ. 500 బోనస్ ఇవ్వాలని వ్యవసాయ అధికారులను సీఎం ఆదేశించారు.సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్.. రాష్ట్ర వ్యాప్తంగా ఏడు వేల ఐకేపీ సెంటర్లు ఏర్పాటు చేయాలి. అవసరమైన చోట కొత్త ఐకేపీ సెంటర్లు కూడా పెట్టాలి. సన్నవడ్ల కొనుగోలుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలి. ఐకేపీ సెంటర్లకి సీరియల్ నెంబర్లు ఇవ్వాలి. సన్నవడ్లపై ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలి.ధాన్యం కోసం గోనె సంచులు అందుబాటులో ఉండాలి. ధాన్యం కొనుగోలులో వ్యవసాయ అధికారులు భాగం కావాలి. కొనుగోలు చేసిన ధ్యానం వెంటనే తరలించేందుకు ఏర్పాట్లు చేయాలి. ఐకేపీ సెంటర్లలో ధాన్యం తడవకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. కలెక్టర్లు ప్రతీరోజూ రెండు గంటల పాటు ధాన్యం కొనుగోలుపైన సమీక్ష జరపాలి.




# దేవీ నవరాత్రుల మహోత్సవంలో పాల్గొన్న జర్నలిస్టు దంపతులు

**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**



విఎస్ఆర్ నగర్ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. విఎస్ఆర్ నగర్ దుర్గామాత ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో సీనియర్ జర్నలిస్ట్ హరి



దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని దుర్గామాత కు మొక్కులు చెల్లించారు. ఉదయం విఘ్నేశ్వర పూజ, స్వస్తివాచనం, రుత్విగ్వరణంతో దుర్గామాత దేవీ నవరాత్రి ఉత్సవాలను ఆలయ అర్చకులు వైభవంగా ప్రారంభించారు. తొలిరోజు పూజల్లో భారి సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు బాలా త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు పూజలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాం దిలీప్,గౌడుగు సంపత్,జంగ సాయి,గోడుగు కరుణాకర్,గౌడుగు సాయికుమార్ రెడ్డం వివేక్,ఆలేటి పండు,కాసర్ల ముకేష్,జంగ ప్రశాంత్,గోడుగు కార్తక్,పసుల కార్తిక్,గౌడుగు విజయ్,జంగ స్వామి,జంగ నరేష్,గోడుగు సాయి,రెడ్డం యశ్వంత్,జంగ భరత్ ,సానాది జయంత్,ఆలేటి కార్తిక్,జంగ నరేష్,గోడుగు నవీన్,పుట్ట సురేష్,పుట్ట రవి,పుట్ట మహేష్ తదితరులు పాల్గొన్నారు



# ఎస్సై ని సన్మానించిన అల్వాల ఎల్లయ్య

**ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా బచ్చన్నపేట నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్.కె హమీద్ ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అల్వాల ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన శాలువలతో మొత్తం సన్మానించారు. కూరాకుల రవి, దిడిగ రమేష్, దేవరకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ వైస్ ఎంపీపీ

**ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఎస్.కె హమీద్ ను బచ్చన్నపేట మండల మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. సదాశివపేట బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింలు, ఆలూరి రాజిరెడ్డి, రాజు ,యకం రెడ్డి పాల్గొన్నారు.



# ఎస్సైని సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.కె హమీద్ ను బచ్చన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గంధ మల్ల నరేందర్ ,మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి , అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు చేద్దాం

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**

గురువారం రోజున బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ 15వ గ్రామ శాఖ మహాసభ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం జరిగిన 15వమహాసభకు గోలకొండ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మోకుకనకా రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు ప్రజా పోరాటాలు నిర్వహించాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీలు అమలు చేయడం లేదని పేద ప్రజలను దోచి బడ కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్తున్నాడని ప్రజల మీద ధరలు భారాలు వేస్తున్నాడని దీనికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు నిర్వహించాలని అన్నారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలలు గడుస్తున్న రేవంత్ రెడ్డి ఆర్ గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమయ్యాడని అన్నారు. ఇప్పటివరకు రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేదని రైతు రుణమాఫీ చేసే దాంట్లో అనేక కొర్రీలు పెడుతున్నాడని రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. లేనియెడల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు భవిష్యత్తులో సిపిఎం పార్టీ పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య రామగళ్ళ అశోక్ గ్రామ నాయకులు జేర్రి పోతుల రవి గోలకొండ బాబు కుడుదులసిద్దయ్య గోలకొండ రాజయ్య మానుపాటి రమేష్ అముర రాజయ్య మానుపాటి నరసింహులు అబ్బసాని మల్లయ్య సుంచు కిష్టయ్య బూరెల దుర్గమ్మ బెల్లంకొండ శ్వేత పయ్యావుల శ్రీలత కడప లక్ష్మీ జేరిపోతుల ఇంద్ర బైరగోని జయమ్మ దొమ్మాట శ్రీలత బాదం రేణుక మోత్కూరు ఎల్లమ్మ బాదం ఎల్లమ్మ అమర పద్మ తదితరులు పాల్గొన్నారు




# ఆరోగ్యం మంచిగా చూసుకో తల్లి..

**ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శ**

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల ఎంపిటిసిల పోరం మండల మాజీ అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్ తల్లి నర్సమ్మకు కాలు ప్యాచర్ కావడంతో నీలిమ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వారిని పరామర్శించారు. జనగామ నియోజకవర్గం ప్రజలకు నీలిమ ఆసుపత్రిలో ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఉచిత ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని ఎమ్మెల్యే పల్లా తెలియజేశారు.



# ఎస్ఐ ని కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా,బచ్చన్నపేట మండలానికి నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ కె హమీద్ ని మండల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మహాత్మ చారి మరియు ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్ ఆధ్వర్యంలో బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్టేట్ కిసాన్ కో ఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, బిసి సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్,కిసాన్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ జంగిటి నరేష్ , ఎండి గౌస్ ,కంఠం కర్ణాకర్, మోహన్ రెడ్డి, బుచ్చిబాబు , వెంకట చారి తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సైని కలిసిన బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ కె హమీద్ నీ బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.



# దేవుని సన్నిధి మనలను ఎన్నడూ విడిచి వెళ్లదు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం ( హాలియా మున్సిపాలిటీ )



ఒకానొక సమయంలో ఒక సహోదరుడు దేవుని సన్నిధిలో నిరంతరం జీవించవలెనని ఆశకలిగి ఉండెను, ఈ లక్ష్యమును సాధించుట కొరకు గడియారం లోని ప్రతి గంటకు ఒకసారి క్లుప్తముగా ప్రార్థన చేయుట అభ్యాసము చేసుకొనెను. అయితే ఈ మధ్యలో భూ సంబంధమైన పనిలో ప్రవేశించినప్పుడు, అతను తనను తాను దేవుని సన్నిధి నుండి దూరం జరిగినట్లు అతడు గ్రహించెను.కాబట్టి గడియారంలోని గంట మ్రోగిన ప్రతిసారి అతను దేవుని సన్నిధిలోనికి తిరిగి వచ్చుట కు ప్రయత్నించుచున్నాడు.అతని కోరిక మంచిదే అయినప్పటికీ దేవుని సన్నిధిని నిరంతరం సంరక్షించుట అనే ఆదిక్యతను అతను సాధించలేకపోయెను.ఆయనలో ఉన్న తప్పు ఏమిటి అతను దేవుని సన్నిధిని ఆయనలోని బయట ఉన్న జ్ఞాపకశక్తిలో ఉంచుటకు ప్రయత్నము చేయుచున్నాడు అతనిలోని జ్ఞాపకములో వచ్చు హెచ్చుతగ్గుల వలన ఆయనలోని దేవుని సన్నిధి కూడా హెచ్చు తగ్గులకు గురి అగుచున్నది.ఈ విధంగా దేవుని సన్నిధిలో జీవించుటకు ప్రయత్నించుట బుద్ధిహీనము కదా ఎందుకనగా దేవుని యొక్క సన్నిధి మన జ్ఞాపకశక్తిలో ఉండదు కానీ అది మన ఆత్మలో ఉంటుంది.ఇంకా కొంతమంది విశ్వాసులు ఎప్పుడైతే వారు ఆనందంగా ఉందురో అప్పుడు వారు దేవుని సన్నిధిలో ఉన్నట్లుగా భావించుదురు. ఎప్పుడైతే వారిలోనుండి సంతోషము వెళ్లిపోవునో వారిలోని దేవుని సన్నిధి కూడా వెళ్ళిపోవును. మరికొంతమంది ఎప్పుడైతే వారుదుఃఖించి, కన్నీరు కార్చెదరో అప్పుడు దేవుడు వారికి దగ్గరగా ఉన్నట్లు వారు భావించెదరు! అయ్యో, అయితే వారి జీవితమంతా వారి కొరకు కన్నీరు కార్చలేరు! కాబట్టి కన్నీరు కారుట ఆగి, ఎండిపోయిన వెంటనే, దేవునిసన్నిధి వారినుండి వెళ్ళిపోవునువిరిగి నలిగిన హృదయము కలిగిన వ్యక్తి కంటే మనుషులతో గొప్ప అందము కలిగిన వ్యక్తులు ఎవరూ ఉండరని మనము స్పష్టముగా చెప్పగలము.( అటువంటి వ్యక్తులలో మూర?త మరియు స్వచ్ఛమైన ప్రేమవిరగొట్టబడి శాంతి మార్గము కొరకు అభివృద్ధి చెందుట ఉద్భవిస్తుంది. ఆయన బయట పెంకు విరిగినట్లే అతని విరిగిన ఆత్మ లోనికి నిరంతర ఐక్యతతో దేవుడు తన సన్నిధిని అనుగ్రహించును)ప్రార్థన:మా పరలోకపు తండ్రీ! మా బావోద్వేగాలలో కాకుండా, మా విరిగిన జీవితాలలో, మా ఆత్మలకు విశ్రాంతినిచ్చు నీ సన్నిధిలో నిరంతరం జీవించుటకు కావలసిన కృపను దయచేయండిబీ ప్రభువైన యేసుక్రీస్తు నామములో ప్రార్థిస్తున్నాము తండ్రీ ఆమెన్.రచయిత జాక్ పూనెన్

# తపక్ జిల్లా ఉపాధ్యక్షులుగా శ్రీధర్ రెడ్డి, దేవానంద్.

మెదక్. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 03:





తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)మెదక్ జిల్లా ఉపాధ్యక్షులుగా ర్యావ శ్రీధర్ రెడ్డి పీడీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగంపేట, కోల్చారాం మండలం ,పూలబోయిన దేవానంద్ పీడీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్లాపూర్, అల్లాదుర్గ్ మండలం ఎన్నికైనట్లు తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపస్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని,సంఘము యొక్క రాష్ట్ర, జిల్లా శాఖ ఆదేశాలను పాటిస్తూ, ఉపాధ్యాయులకు,విద్యారంగానికి అవసరమైన సేవలు అందిస్తామని వారు తెలియజేశారు.

# దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు

## ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



సీతారామచంద్రస్వామి దేవాలయంలో దుర్గా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు పూజా కార్యక్రమం బాలా త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు పూజలు అందుకున్నారు పూజా కార్యక్రమం నిర్వహించిన భక్తులు శ్రీ దుర్గా మాత విగ్రహ దాతలు పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు.వేద మంత్రోచ్ఛారణలతో దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీ పెద్ది సుధాకర్ శర్మ పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పురపాలక వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ శ్రీలత దంపతులు, బొబ్బిళ్ళ మురళి సంధ్యా దంపతులు, మోగదాల రమేష్ గౌడ్ సాహితి దంపతులు, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, పోలోజు శ్రీలత శ్రీనివాస్ దంపతులు, తూర్పాటి నరసింహ, బొడిగె బాలకృష్ణ గౌడ్, పోలోజు శ్రీధర్ బాబు, ఉప్పల కృష్ణ కుసుమ దంపతులు, కాసుల వెంకటేశం గౌడ్, ఉడుగు మల్లేష్ గౌడ్, బొబ్బిళ్ళ ధనిష్ కుమార్ సుజాత దంపతులు, బొబ్బిలి శ్రీరాములు, గోష్క రవి, సామిడి రాఘవరెడ్డి గారు ఊడుగు వెంకటేష్ గౌడ్, రాజపేట అశోక్, వరకాల రవి, ప్రస్తుతం గంగ రాములు, ఉ డుగు రమేష్ గౌడ్, ఆవుల యేసు, ఉప్పల కేదారేశ్వర గుప్తా, మునుకుంట్ల జంగయ్య గౌడ, మారు సంగమేశ్వర,గోశిక పురుషోత్తం, కందగట్ల ఆనంద్, చింత కింది గణేష్ గౌడ్, మహిళా భక్తులు ఉప్పల దీపిక, మామిడి వెంకటమ్మ తదితర భక్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ గుర్రం మల్లేష్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన టీ జే యూ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన గుర్రం మల్లేష్ కి భారతీయ స్ఫూర్తి సేవా రత్న నేషనల్ అవార్డ్ వచ్చిన శుభ సందర్భంగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు . ఈ సందర్భంగా మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ , జర్నలిస్ట్ సంఘంలో పనిచేస్తూ , చేనేత సహకార సంఘం డైరెక్టర్ గా వివిధ హోదాల్లో బాధ్యతగా పనిచేస్తున్న గుర్రం మల్లేష్ కి ఈ అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు .

# సమంతపై చేసిన వ్యాఖ్యలు వెనుకకు తీసుకుంటున్నాను. కొండా సురేఖ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



హీరో అక్కినేని నాగచైతన్య మాజీ భార్య సమంతపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానన్నారు మంత్రి కొండా సురేఖ, కాగా తనకు ఎవరిపైనా వ్యక్తిగత ద్వేషం లేదని. కేటీఆర్ విషయంలో మాత్రం వెనక్కి తగ్గేదేలేదని తేల్చి చెప్పారు మంత్రి కొండా సురేఖ.తనలా ఒక్క ఆడబిడ్డ బాధపడకూడదు అని నా మాటలను వెనక్కి తీసుకుంటున్నానన్నారు. సినీనటి సమంత విషయంలో నేను చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా బాధపడ్డా అందుకే నా వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నానని వ్యాఖ్యానించారు.కాగా కేటీఆర్ మీద చేసిన వ్యాఖ్యల విషయంలో వెనక్కి తగ్గేది లేదని, నేను క్షమాపణలు చెప్పనన్నారు.నాకే కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని అన్నారు.కొండా సురేఖ.సినీ నటి సమంతపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దుమారం లేపాయి. మంత్రి వ్యాఖ్యలపై సినీ, రాజకీయ వర్గాల నుండి తీవ్ర అభ్యంతరాలు ఎదురయ్యాయి. మంత్రి వ్యాఖ్యలపై, తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో దిగొచ్చారు మంత్రి కొండా సురేఖ.తన వ్యాఖ్యల ఉద్దేశం సమంత మనోభావాలను దెబ్బతీయడం కాదని. కేటీఆర్ విషయంలో మాత్రం తగ్గేదెలేదని తేల్చి చెప్పారు కొండా సురేఖ. సమంతపై చేసిన వ్యాఖ్యలనుఉపసంహరించుకుంటున్నట్లు.తేల్చిచెప్పారు.

# పుట్టిన రోజు శుభాకాంక్షలు తెయజేసిన ప్రతి ఒక్కరికిధన్యవాదాలు

మీ కట్టేబోయిన అనిల్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: అక్టోబర్03:షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం ఏకే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానుఆ భగవంతుడు మీకు మీ కుటుంబ సభ్యులకి ఆయురారోగ్యాలు ప్రసాదించి మీరు తలపెట్టిన ప్రతి పనిలో విజయం సాధించాలని మనసారా కోరుకుంటూ, మీ ప్రేమ అభిమానానికి మరోకసారి నా కృతజ్ఞతలు తెలుపుకుంటూ.సదా మీ సేవలో.కట్టెబోయిన అనిల్ కుమార్

# దసరా పండుగకు సొంత ఊర్లకు వెళ్తున్నారా.. తస్మాత్ జాగ్రత్త :




నాగార్జున సాగర్ విజయపురి నార్త్ ఎస్సై సురభి సంపత్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్:అక్టోబర్03:నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం రానున్న దసరా పండుగల రోజుల్లో ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లేవారు, దొంగతనాలు జరగకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బులు, బంగారం, దొంగల బారిన పడకుండా తగు జాగ్రత్తలు వహించాలి.దొంగతనాల నివారణకు ఈ కింది జాగ్రత్త చర్యలు తీసుకోవాలని నాగార్జునసాగర్ విజయపురి నార్త్ ఎస్సై సురభి సంపత్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పలు సూచనలు చేశారు.డబ్బు మరియు విలువైన ఆభరణాలు ఇంట్లో ఉంచి వెళ్ళకూడదు.రాత్రివేళ అనుమానంగా సంచరించేవారి గురించి పోలీసులకు వెంటనే సమాచారం అందించాలి.తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెతికినట్లు కనిపిస్తే అప్రమత్తం కావాలి.విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చి నమ్మి మోసపోవద్దు. ఇరుగు పొరుగు వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం మంచిది.వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకుని వచ్చేలా చూసుకోవాలన్నారు.పక్కింటి వారిద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి.ఇంట్లో కుటుంబసభ్యులు బయటకు వెళ్ళినప్పుడు ఇంట్లో ఉన్న మహిళలు, వృద్దుల వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని, ఏమరుపాటుగా ఉండవద్దు.ఖరీదైన వస్తువులను బ్యాంక్ లాకర్‌లో పెట్టుకోవాలి.సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.కొత్తవారి కదలికలపై, అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించాలి.చుట్టు పక్కల వారి సెల్‌ఫోన్ నంబర్లు దగ్గర ఉంచుకోవాలి.బయటికెల్లేటప్పుడు తాళలను ఒకటికి రెండు సార్లు సరిచూసుకోండి.గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.అవసరం లేకుండా వచ్చే మెసేజ్లలో బ్లూ కలర్ లింకులను ఓపెన్ చేయవద్దు.లాటరీ తగిలిందని,ఏదో గిఫ్ట్ వచ్చిందని,కారు వచ్చిందని, బైక్ వచ్చిందని,డబ్బులు వచ్చాయని,విలువైన వస్తువులు తక్కువ ధరకు ఇస్తామని,వచ్చే లింకులను నమ్మవద్దు వచ్చే మెసేజ్లను నమ్మవద్దు నమ్మి మోసపోవద్దు.ఇట్టి సూచనలను పాటించి మీ విలువైన వస్తువులను జాగ్రత్త చేసుకోవాలని సూచించారు.

# కుటుంబ సర్వే పక్క సమాచారం తో ఉండాలి. జిల్లా. కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.

**ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. అక్టోబర్. 03.24**



ఇంటింటి కుటుంబ సర్వే పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం రోజున కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని వార్డ్ నెంబర్ 6 లో కుటుంబ సర్వే పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ క్రింద చేపడుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా పూర్తి సమాచారంతో నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని మున్సిపల్, గ్రామాలలో పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక చేసిన గ్రామాలలో సర్వే పనులు టీమ్ ల ద్వారా ఈ నెల 7 వరకు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ, మున్సిపల్ కమీషనర్ సుజాత, టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలుచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సిపిఎం సూరారం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గాజులరామారం సర్కిల్ డీఈ ని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్, శాఖ కార్యదర్శులు, పసుల అంజయ్య, రావుల స్వాతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలని ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలను పరిష్కారం చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి వృద్ధాప్య వితంతు, వికలాంగుల పెన్షన్లను ఇందిరమ్మ ఇళ్ళను అర్హులకు కేటాయించాలని అన్నారు. డివిజన్ పరిధిలో వర్షాల వలన చాలామంది ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్నారని మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ ప్రబలుతున్నాయని వెంటనే ప్రభుత్వం పేదలకు ఉచిత మొబైల్ వైద్యం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సంజీవరాజు అంబయ్య, కృష్ణ, లక్ష్మి, దుర్గానాయక్ యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మరువలేను మిత్రమా నీ జ్ఞాపకాలు!

మళ్లీ ఎప్పుడు వస్తావు మిత్రమా!
కాట శౌరి మృతి చాలా బాధాకరం




సంగిశెట్టి క్రిస్టఫర్ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులువలిగొండ అక్టోబర్ 3 ప్రజా గొంతుక ప్రతినిధివలిగొండ మండల కేంద్రనికి చెందిన కాట శౌరి మృతి చెందడం బాధాకరమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఆవేదన వ్యక్తం చేశారు శౌరి తో కలిసిన జ్ఞాపకాలు గుర్తుచేసుకొని మృతి చెందాడని వార్త తెలియగానే తీవ్ర మనోవేదనకు. గురి కావడం జరిగింది. మా నుంచి దూరంగా వెళ్లిపోవడం ఆ భగవంతుడు మ నుంచి దూరం చేయడం. తట్టుకోలేని చేదు నిజం వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని మనసారా వేడుకుంటున్నాము.

# దేవినవరాత్రులపూజల్లోకేయంప్రతాప్‌కుటుంబ సభ్యులు

**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి దేవీ నవరాత్రి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,శ్రీ రామాంజనేయ యువజన సంఘం చైర్మన్, కె.యం.ప్రతాప్ గౌడ్ యువనేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా నిరాటకంగా శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు, దసరా ఉత్సవాలను శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు.అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలోశ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు బూడిద రఘురాములు గౌడ్, కూన అశోక్ గౌడ్, నక్క ప్రకాష్, శాతూరు మహేష్,రత్నం కిరణ్ కుమార్ గౌడ్, ఉల్పి వెంకటేష్ కురుమ, పోతరాజు మహేందర్ కుమార్, ఠాకూర్ విజయేందర్ సింగ్, నక్క నాగరాజ్, సునీల్, ఫణి, నార్ల కంటి శ్యాం కురుమ,కుత్బుల్లాపూర్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన శ్రీ ఆంజనేయ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో

**ప్రజా గొంతుక అక్టోబర్ 3**





డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ శ్రీ ఆంజనేయ స్వామి రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో ముస్తాబవుతున్న అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. ఆలయం ఈ నెల 3 నుంచి 12 వరకు ఉత్సవాలు సాగనుండగా ప్రతిరోజు భక్తులకు నిత్యాన్నదానంతో పాటుగా అమ్మవారికి ఈ నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మరిమరి కోరుచున్నాము ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు సిరందాసు వెంకటేశ్వర్లు ముశిని రమేష్ గుండు కృష్ణ అప్పం అజయ్ ఈడెం రవి రాపోలు కిట్టు నామని అనీలు ఏలే నరసింహ పున్న జగదీశ్వర్ వనం ప్రభాకర్ ఉన్న అశోక్ మహిళా భక్తులు పున్న ఉమా వనం శ్రావణి సి రందాసు విజయ పులిజాల స్వాతి అప్పం దుర్గారాణి తదితరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

# నిరుద్యోగులకు పోలీస్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళ

**ప్రజా గొంతుక/ కేసముద్రం/ అక్టోబర్/ 3**




మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 8న ఏ.బి ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ ట్రెడ్జ్ ఐటీ గ్రూమింగ్ ఎక్సలెన్స్ కంపెనీ సౌజన్యంతో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 40కి పైగా కంపెనీలకు చెందిన హెచ్‌ఆర్ లు పాల్గొంటారని, రెండు వేలకు పైగా ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని చెప్పారు. ఉద్యోగానికి ఎంపికైన వారికి నెలకు కనీస వేతనం 12 వేల నుంచి ఉంటుందన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిప్లమో, ఐటిఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ అండ్ ఫార్మసీ మొదలగు విద్యార్హత కలిగిన యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై కోరారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువతి, యువకులు వాల్ పేపర్ లోని స్కానర్ ద్వారా స్కాన్ చేస్తే బయోడేటా ఫామ్ ఉంటుంది అందులో ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. మెగా జాబ్ మేళాకు హాజరయ్యే యువతి, యువకులు తమ బయోడేటా ఫామ్ తో పాటు విద్యా అర్హతలకు సంబంధించిన జిరాక్స్ సర్టిఫికెట్స్ తో హాజరుకావాలని ఎస్సై తెలిపారు.

# శాసమండలి చీఫ్‌విప్‌గా పట్నం మహేందర్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తెలంగాణ శాసమండలి చీఫ్ విప్ గా నియమితులైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కలసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి , మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం సుధీర్ రెడ్డి, మేడ్చల్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ , ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి , అంబర్ పేట్ నియోజకవర్గ రోహిన్ రెడ్డి,గడ్డం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్యూయల్ ఫెస్ట్ పేరుతో చిత్రలేఖన, మట్టి బొమ్మల "తయారీ పోటీలు"

సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో ఈ నెల 6న రెండు రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపిన అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల

**వరంగల్, అక్టోబర్ 03 (ప్రజా గొంతుక):**





దసరా, బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ప్రతీ నెల నిర్వహించే చిత్రలేఖన పోటీల్లో భాగంగా ఈ నెల 6వ తేదీ "ఆదివారం" డ్యూయల్ ఫెస్ట్ పేరు తో చిత్రలేఖనం మరియు మట్టితో బొమ్మల తయారీ రెండు రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో జరుగబోయే ఈ పోటీలలో చిన్నారులు అధికంగా పాల్గొని వారి లోని ప్రతిభకు కార్య రూపం ఇచ్చి, దసరా సెలవులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 4విభాగాల్లో పోటీ ఉంటుందని ప్రతీ విభాగం లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయని, పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ సర్టిఫికెట్లు అందజేయబడతాయని తెలిపారు. డ్రాయింగ్/ పెయింటింగ్ లో నవదుర్గ "అమ్మవారి రూపం ఏదైనా" మట్టి తో చేసే బొమ్మల్లో మొదటి రెండు విభాగాలు ఏవైనా పది మట్టితో వారికిష్టమైన బొమ్మలు "వంట సామాగ్రి, పండ్లు, కూరగాయలు" తర్వాతి విభాగాలు అమ్మవారి విగ్రహాన్ని చేయవలసి ఉంటుంది. పోటీలో వాడబడే మట్టి, డ్రాయింగ్ షీట్స్ తామే ఇస్తామని ఇతర కావలసిన వస్తువులు వెంట తెచ్చుకోవాలని సూచించారు. వివరాలకు 8143643337 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

# నార్త్ సిటీ మెట్రో సాధనకై ప్రజల పక్షాన పోరాడుతాం

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక




నగరంలోని బిఆర్ఎస్ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... 69 కిలోమీటర్ల మేర మెట్రోను పూర్తి చేసి ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మెట్రో రైలును నగరంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించాలని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎంతో ముందు చూపుతో రాయదుర్గం నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు తీసుకువెళ్లాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారన్నారు. నాడు మెట్రో రెండవ దశ మెట్రో పనులకు 24 వేల కోట్ల బడ్జెట్ ను బిఆర్ఎస్ ప్రభుత్వం కేటాయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో కేవలం 11 కోట్లు బడ్జెట్ లో పెట్టిందని,మహానగరాన్ని అన్ని వైపులా అభివృద్ధి చేసే దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో సికింద్రాబాద్ నుంచి శామీర్ పేట్, ప్యారడైజ్ నుంచి బోయిన్ పల్లి, సుచిత్ర, కొంపల్లి మీదుగా మేడ్చల్ వరకు మెట్రో రైల్ ను విస్తరించేందుకు పెట్టిన ప్రతిపాదనలను కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రద్దు చేశారన్నారు.హైదరాబాద్ ఉత్తర ప్రాంతంలో ప్రజల డిమాండ్ మేరకు మెట్రో రైలు తీసుకురావాలని బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిందని,రేవంత్ రెడ్డి గతంలో ఎంపీగా పని చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి మెట్రో అవసరం ఉందని ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి చెప్పారన్నారు.రైతు రుణమాఫీ,రైతు భరోసా,ఆరు గ్యారెంటీలు ఇవ్వకుండా మోసం చేసినట్లుగానే మెట్రో రద్దుతో కుత్బుల్లాపూర్, మేడ్చల్, అల్వాల్, కుత్బుల్లాపూర్ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.మేడ్చల్ మెట్రో సాధనసమితి పేరుతో మెట్రో రైలు కావాలని ప్రజలు నిరసనలతో డిమాండ్ తెలియజేస్తున్నారని,రేవంత్ రెడ్డి విధ్వంసకర నిర్ణయాలతో హైదరాబాద్ ప్రతిష్ట మసక బారుతోందని,నార్త్ సిటీకి మెట్రోను ఏ విధంగా ఎలా రద్దు చేశారో...? ఎందుకు రద్దు చేశారో...? ప్రభుత్వం ప్రజలకు చెప్పాలన్నారు. నార్త్ సిటి మెట్రో రద్దును బిఆర్ఎస్ పార్టీ తరపున మేము ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని,ప్రభుత్వం ఇప్పటికైనా నార్త్ సిటీ మెట్రో రైల్ ఆవశ్యకతను గుర్తించి మెట్రో రైలు రద్దును ఉపసంహరించుకోకుంటే ప్రజలతో కలిసి బిఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహిస్తుందనన్నారు.

# కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన యువ నాయకులు ఇమ్మానుయెల్ రాజ్

ప్రజా గొంతుక ప్రతినిధి/స్టేషన్ ఘనపూర్:



రఘునాథపల్లి మండల యూత్ అధ్యక్షులు గొల్లోరి పృథ్వీరాజ్ సోదరి అర్చన – అజయ్ ల ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి సింగపురం ఇందిరా కుమారుడు సింగపురం ఇమ్మానుయేల్ రాజ్ కంచనపల్లి గ్రామానికి విచ్చేసి కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్,నియోజకవర్గ ముఖ్య నాయకులు,మండల సీనియర్ నాయకులు వల్లల పురుషోత్తం,మల్లేష్, రవీందర్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సహాయకుల శిక్షణా కార్యక్రమం

వలిగొండ అక్టోబర్ 3 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రెండవ రోజు మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమం జరిగింది మంచినీటి నాణ్యత పై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ. ప్రతాప్ నాయక్. ఎంపీడీవో జితేందర్ రెడ్డి. ఆర్డబ్ల్యూఎస్ డీఈ. ప్రశాంత్ కుమార్ ఎంపీ ఓ .కేదారేశ్వర్. ఏఈ మహేష్. ఏఈ శ్రీలత పాల్గొనడం జరిగింది

# తెలంగాణ కుటుంబ గుర్తింపు కార్డు ప్రతి ఇంటి నుండి వివరాలు సేకరించాలని

జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి
వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక



తెలంగాణ కుటుంబ గుర్తింపు కార్డు ప్రతి ఇంటి నుండి వివరాలు సేకరించాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికి ఒక డిజిటల్ గుర్తింపు కార్డు జారీ చేసేందుకు కార్యాచరణ ప్రారంభించిన నేపథ్యంలో పైలెట్ ప్రాజెక్టు గా ప్రతి జిల్లాలో ఒక మున్సిపల్ వార్డు, ఒక గ్రామ పంచాయతీకి సంబంధిన కుటుంబ వివరాల సేకరణ అక్టోబర్ 3 నుండి ప్రారంభం అయినది. ఇందులో భాగంగా వనపర్తి జిల్లాలోని వవపర్తి మండలం ఆంజనగిరి గ్రామము, మున్సిపాలిటీలో 10వ వార్డును పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించడం జరిగింది. గురువారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి డిజిటల్ సర్వే బృంద సభ్యులకు శిక్షణ ఇచ్చారు. గ్రామ పంచాయతీకి రెండు బృందాలు, మున్సిపల్ వార్డుకు3 బృందాలను ఏర్పాటు చేసి ప్రతి బృందానికి టిం లీడర్ గా తహసిల్దార్, ఎంపీడీఓ స్థాయి అధికారిని నియమించారు. అక్టోబర్ 7 సాయంత్రం లోపు సర్వే పూర్తి చేసేందుకు గడువు విధించారు. కుటుంబంలో ఎక్కువ వయస్సు కలిగిన మహిళను కుటుంబ యజమానిగా గుర్తించాలని, ప్రతి కుటుంబం ప్రతి వ్యక్తి సర్వేలో నమోదు కావాలని ఆదేశించారు. కుటుంబ సర్వేలో ఆధారాలు అడగాల్సిన అవసరం లేదని, కుటుంబ సభ్యులు చెప్పిన రీతిగా వివరాలు నమోదు చేసుకోవాలని ఆదేశించారు.అదనపు కలక్టర్ సంచిత గంగ్వార్ బృంద సభ్యులకు పవార్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, డి.పి ఒ, తహశీల్దార్లు రాజు, రమేష్ రెడ్డి, ఏ. ఒ కలక్టరేట్ భాను ప్రకాష్, బృంద సభ్యులు, వార్డు ఆఫీసర్లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అమ్మవారి గుడిలో శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న

పోచంపల్లి రమణ రావు మాధవి లత ౹-దంపతులు.
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్: అక్టోబర్03:నల్లగొండ జిల్లా



నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు,మాధవిలత దంపతులుయుక్తంగా అమ్మవారికి విశేష పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకొని. రాష్ట్రంలో ఉన్న యావత్ బ్రాహ్మణ బంధువులందరికీ ఆయురారోగ్యాలను, అష్టైశ్వర్యాలను, సుఖశాంతులను ఆ అమ్మ దుర్గాదేవి ఇవ్వాలని. వేడుకొంటూ.ప్రత్యేక పూజలు చేయించారు.మాన్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్రాహ్మణ పరిషత్ ను త్వరితంగా ఏర్పాటుచేసి రాష్ట్రంలో ఉన్న పేద బీద బ్రాహ్మణ కుటుంబాలను ఆదుకోవాలని విదేశీ విద్యకు కొందరు బ్రాహ్మణ పరిషత్ ద్వారా లబ్ధి పొంది ఉన్నారు. వారికి తర్వాత రావలసినటువంటి ,సెకండ్ ఇన్స్టాల్మెంట్ థర్డ్ ఇన్స్టాల్మెంట్ ఫీజు రియంబర్స్మెన్స్ కాలేదు.వారి తల్లిదండ్రులు ఇక్కడ.కాలేజీ వారి ఒత్తిడి తట్టుకోలేక అక్కడ విద్యార్థులు బాధపడుతున్నారని మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవ తీసుకొని బ్రాహ్మణ బంధువులందరికీ కళ్ళల్లో ఆనందాన్ని చూసే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావాలని. అలాగే రాష్ట్రంలో ఉన్న యావన్మంది ప్రజలు కూడా సుఖశాంతులతో ఉండాలని. ఆ అమ్మవారిని వేడుకుంటూ.ఈ దేవాలయాన్ని కీర్తి శేషులు నారపరాజు సీతారామరావు, వారి కుమారులు కీర్తిశేషులుహరే రామ్ వారి భార్య కరుణ, కుటుంబ సభ్యుల సహకారంతోఈ ఆలయాన్ని వారి సొంత ఖర్చులతో 1986వ సంవత్సరంలోనిర్మించారు. ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాలు చేస్తూ.ఆ దుర్గామాత కృపకు పాత్రులు అవుతున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు చకిలం మురళీధర్ రావు శ్రీనివాస్ , పద్మ,,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు హాస్పటల్ కి శంకుస్థాపన చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల
గురువారం






ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఎన్నికలు ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ స్పెషాలిటీ మాతా శిశు ఆసుపత్రి నీ శంకుస్థాపన చేసినారు అనంతరం మాట్లాడుతూ మంచిర్యాల నడిబొడ్డున హాస్పటల్ నిర్మించడం వల్ల నాజన్మ చరిత్రాత్మమైందని అనంతరం నిర్మాణంలో ఉన్న సమీకృత మార్కెట్ భవనాన్ని కూల్చివేత చేపట్టారు. అనాలోచితంగా మాతా, శిశు ఆసుపత్రిని గోదావరి ఒడ్డున నిర్మించి మార్కెట్ ను నడిబొడ్డులో నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. మూడు వందల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మంచిర్యాల జిల్లాతో పాటు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాతోపాటు పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. ఏడు అంతస్తుల్లో ఆధునీక సదుపాయాలు ఉంటాయని పేర్కొన్నారు. రెండు అంతస్తులో తక్కువ పేమెంట్ తో ఉన్నత వైద్యం అందిస్తారని తెలిపారు. రెండున్నర ఏండ్లలో ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు తొలి విడతగా కేటాయించినట్లు వివరించారు. మిగతా నిధులు దశల వారిగా విడుదల అవుతాయని ఆసుపత్రి నిర్మాణం నిరాటకంగా నిర్ధేశిత గడువులోపు జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే రాల్లవాగు నుంచి లోతట్టు ప్రాంతాలకు వరద బెడద లేకుండా కరకట్ట నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద అంతర్జాతీయ స్థాయి ఫిష్ పాండ్ నిర్మించనున్నామని ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మున్సిపల్ ఛైర్మన్ లు ఉప్పలయ్య, సూరిమిల్ల వేణు నియోజకవర్గంలోని నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక కుటుంబానికి అండగా ఉంటాం

కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం
నిందితున్ని కఠినంగా శిక్షించాలని సిద్దిపేట సీపీ అనురాధకు వినతి పత్రం అందజేత
ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:




నియోజకవర్గంలోని సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం గురువన్న పేట గ్రామంలో కురుమ సామాజిక వర్గానికి చెందిన బండారి కుమార్,బండారి పద్మ ల కుటుంబాన్ని రాష్ట్ర కురుమ సంఘం నాయకులు పరామర్శించారు.కురుమ సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం అన్నారు.ఈ మేరకు గురువారం వారు ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ తో బీర్ల ఐలయ్య,కురుమ సంఘము రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశం తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం సిద్దిపేట కమిషనర్ అనురాధ ను కలిసి కురుమ సంఘం నేతలువినతి పత్రం అందజేశారు.బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.అనంతరం గురువన్న పేట గ్రామన్ని కూడా సందర్శించారు.ఈ సందర్భంగా సంఘం పెద్దలు మాట్లాడుతూ బాలిక కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర షెఫర్డ్ ఇండియా ఇంటర్ నేషనల్ అధ్యక్షులు బి.పుష్ప నాగేష్,కురుమ సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు సెవెల్లి సంపత్,కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ తుల ఉమ,కురుమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు కంచ రాములు,ఎర్రమల్ల సుధాకర్,బాల్దే సిద్ధిలింగం,జూకంటి కిష్టయ్య,ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్,సిద్దిపేట జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కోరే ఎల్లయ్య,కొత్తూర్ మాజీ జడ్పీటీసీ ఎమ్మె సత్యనారాయణ,యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం,తుమ్మంట అరుణ్,బండారు నారాయణ,డా.ర్యాకాల శ్రీనివాస్,ఓయూ నేత జంగిడీ కమలాకర్,తిరుపతి,మంగ వెంకటేష్,మేకం యాదగిరి,జిల్లా కురుమ సంఘము నాయకులు పాల్గొన్నారు.

# రోడ్లు భావనాల శాఖ అధికారులకు షోకాజ్ నోటీస్ జారీ చేసిన జిల్లా కలెక్టర్

**వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక**



రోడ్డు భద్రతా సమావేశానికి సంబంధిత అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం రోడ్లు భావనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలక్టర్ అధ్యక్షతన రోడ్డు భద్రతా త్రైమాసిక సమావేశం నిర్వహించారు. సంబంధిత అధికారులు కొంత మంది హాజరు కాకపోవడంతో వారికి షోకాజ్ నోటీస్ జారీ చేసి వచ్చే వారం పూర్తి స్థాయి సమావేశం నిర్వహించాల్సిగా రోడ్లు భవనాలు శాఖ కార్యనిర్వహక ఇంజనీరు ను ఆదేశించారు. రోడ్డు భద్రత పై గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు పై పూర్తి నివేదికలు సమావేశంలో లిఖిత పూర్వకంగా ఇవ్వాలని ఆదేశించారు. జాతీయ రహదారి పై గుర్తించిన ప్రమాదభరిత బ్లాక్ స్పాట్ లు, తీసుకున్న భద్రత చర్యలు, హెల్మెట్ ధరించని రైడర్లు, పరిమితికి మించి ప్రయాణం చేసే వాహన చొడకుల పై వేసిన జరిమానాలు తదితర పూర్తి నివేదికలతో సమావేశానికి రావాలని ఆదేశించారు.రోడ్లు భవనాలు కార్యనిర్వహక ఇంజనీరు దేశ్యా నాయక్, పంచాయతీరాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, డి.ఎస్పీ కృష్ణ కిషోర్, ఆర్.టి. ఒ మానస, జాతీయ రహదారి విభాగ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి రాజారామేశ్వరరావుని సన్మానం చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక

**వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక**



నవరాత్రుల పూజలు ప్రారంభించిన వనపర్తి రాజుల వారసులు. వారితో కలిసి పాల్గొన్న అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ వారికి శాలువాలతో సత్కరించి, తరాలుగా వస్తున్న సాంప్రదాయాలను కొనసాగిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు.ప్రతి సంవత్సరం రాజా రామేశ్వరరావు బంగ్లా పరిధిలో కొనసాగే నవరాత్రి ఉత్సవాలను రాజుల వారసులు కొనసాగించడం పరిపాటి. అందులో భాగంగా ఈరోజు రాజా కృష్ణదేవరరావు వారి కుటుంబంతో కలిసి పూజలు ప్రారంభించారు ఈసారి అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు కూడా పాల్గొన్నారు. దసరా పండగ వరకు జరిగే ఈ పూజలు దసరా వరక కొనసాగుతాయని తెలిపారు. పూజల అనంతరం వారికి అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు రాజుల వారసులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఇందులో పాల్గొన్నవారు అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, డి.ఎస్.పి టౌన్ అధ్యక్షులు గంధం భరత్, బీసీ నాయకులు గౌనికాడి యాదయ్య, లోక్ సత్తా జిల్లా ఇన్చార్జ్ సూగూరు రాజ్ కుమార్, నాయకులు శివకుమార్, బల్మూరి భాస్కర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపోను హెచ్ఎంటి స్థలంలో ఏర్పాటుకు సహకరించండి

**సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్.**
**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**



జగద్గిరిగుట్ట లో ఇతర జిల్లాలకు చెందిన సుమారు 50 బస్సులు ప్రతి రోజు రాత్రి నిలిపిఉంటాయని, అలాగే నిత్యం వందలాదిమంది ప్రయాణికులు ప్రయాణం కొనసాగిస్తుంటారని కావున ప్రయాణికుల సౌకర్యార్థం జగద్గిరిగుట్టలో బస్ డిపోను ఏర్పాటు చెయ్యాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి ద్వారా రాష్ట్ర రోడ్డు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ను రాష్ట్ర సచివాలయంలో కలిసి వినతిపత్రం ఇచ్చిన సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.ఈ సందర్బంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాద్ లో నూతన బస్ డిపోలను ఏర్పాటు చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందని అందులో జగద్గిరిగుట్ట కూడా ఉండేలా చూస్తామని సిపిఐ నాయకత్వానికి తెలిపారు సిపిఐ ఆధ్వర్యంలో గత కొద్ది సంవత్సరాలుగా అనేక సార్లు బస్ డిపో కోసం పోరాటం చేశామని, అనేక సార్లు వినతిపత్రాలు కూడా ఇచ్చామని, కలెక్టర్ కు కూడా సర్వే చెయ్యమని చెప్పామని, ఇక్కడ బస్ డిపో ఏర్పడటం వల్ల ట్రాఫిక్ రద్దీ తీరుతుందని, అలాగే ఇతర జిల్లాల నుండి వచ్చి ఆగే బస్ డిపో లకు చెందిన సిబ్బంది విశ్రాంతి తీసుకోవచ్చుని, ప్రజలకు ఉపాధి లభిస్తుందని కచ్చితంగా బస్ డిపో ఏర్పాటు కొరకు సహకరించాలని కోరారు.మంత్రి ని కలవడానికి చోరవ చూపి దగ్గరుండి మంత్రి ని కల్పించడానికి పూర్తి సహకారం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి అందించారని వారికి సిపిఐ కుత్బుల్లాపూర్ సమితి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నమన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ టీ నర్సింహా, సమితి సభ్యులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ను కలిసిన ప్రజలు నాయకులు..

**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజలు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ ను షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి, దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికలు అందజేశారు. పలువురు తమ కాలనీలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# చిన్నారి పై పిచ్చి కుక్కల స్వైర విహారం

**ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్**





పిచ్చికుక్కల స్వైర విహారం చేయడంతో ఓ మూడేళ్ల చిన్నారి పరిస్థితి విషమంగా మారగా, మరో ముగ్గురికి స్వల్ప గాయాలైన సంఘటన కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోరపల్లి గ్రామానికి చెందిన మద్దెర్ల అక్షర(3) అనే చిన్నారి బుధవారం రాత్రి ఆరు బయట ఆడుకుంటుండగా పిచ్చికుక్క విచక్షణ రహితంగా దాడి చేసింది. దీంతో చిన్నారి అక్షర పెదవికి తీవ్రంగా గాయం అయింది. చిన్నారి తో పాటు స్వరూప, వెంకటస్వామి, మరికొంతమంది చిన్నారులపై పిచ్చికుక్క దాడి చేయడంతో స్వల్ప గాయాలు అయ్యాయి. మరికొందరు పిచ్చికుక్క దాడి నుంచి తప్పించుకున్నారు. కాగా చిన్నారి అక్షర పరిస్థితి విషమించడంతో ప్రస్తుతం హనుమకొండ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. అధికారులు స్పందించి గ్రామంలో కుక్కల బెడద లేకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

**బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేట్ లో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనులను కమిషనర్, ప్రజా ప్రతినిధులుతో కలిసి పరిశీలించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రోడ్డు విస్తరణ వల్ల భవిష్యత్ లో గ్రామ అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. గ్రామస్తులు, నాయకులు, ప్రజలు ప్రతీ ఒక్కరు కూడా రోడ్డు విస్తరణ పనులకు వారి యొక్క సహకారం అందించాలని కోరారు. నాణ్యతమైన సిమెంట్ ఇసుక ఉపయోగించాలని కాంట్రాక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాధాస్ వెంకటేష్, అర్కల అనంత స్వామి, మాజీ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, సీనియర్ నాయకులు ఎంబరీ ఆంజనేయులు, శామీర్ పేట హనుమంత్ రావు, శామీర్ పేట రంగయ్య, వార్డు అధ్యక్షులు రమేష్, లక్ష్మణ్, నాయకులు మాదాస్ నవీన్, సూరారపు క్రిష్ణ, మదాస్ నర్సింగ్ రావు, బెజ్జం శ్రీను, మాదాస్ నవీన్, కోటేశ్, ఉస్మాన్, అశోక్ గౌడ్, డప్పు రాము, రాజ్ కుమార్, వాసవి శ్రీను, గ్రామ నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రణవ్..

**గాంధీనగర్ లోని బేడ బుడగ జంగాల కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి.**
**మొరంపోయడం పట్ల కాలనీ వాసులు ఆనందం.**
**ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్**





మాట ఇవ్వడమే కాదు దాన్ని నిలబెట్టుకున్నప్పుడే నిజమైన లీడర్ అవుతాడని నానుడి.దానికి తగ్గట్టుగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గతంలో హుజురాబాద్ పట్టణంలోని గాంధీనగర్ లోని బేడ బుడగ జంగాల కాలనీకి వెళ్లినప్పుడు అక్కడ నివసించే ప్రజలు మా కాలనీ యొక్క అవస్థలు చూడమని ప్రణవ్ కు తెలుపగా స్పందించిన ప్రణవ్ త్వరలోనే మీ కాలనీకి తగిన సాయం చేస్తానని మాట ఇవ్వడం జరిగింది.ఇచ్చిన మాట ప్రకారం బుధవారం రోజున ఆ కాలనీలో మొరం పోయించి చదును చేపించారు.భారీ వర్షాలు కురుసిన ప్రతీ సమయంలో కాలనీ అస్తవ్యస్తం అవుతుందని,ఇన్నాళ్లుగా తమ కాలనీనీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడనీ,సమస్య చెప్పిన కొద్దిరోజుల్లోనే పరిష్కారం చూపిస్తున్న ప్రణవ్ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.రాజకీయాలకతీతంగా సమస్యల పరిష్కారవిషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని ఇలాగే కొనసాగి సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు.కొన్నేళ్లుగా పరిష్కారం కానీ సమస్యలను కూడా మానవతా దృక్పధంతో ప్రణవ్ చేస్తున్నాడని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు,బెడ బుడిగ జంగాల నాయకులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దాడిని ఖండిస్తూ హుజురాబాద్ బార్ అసోసియేషన్ నిరసన

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



హైదరాబాద్ లోని సిటీ సివిల్ కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న కలీం పై సెప్టెంబర్ 28న మాదన్నపేట పోలీసుల దాడిని ఖండిస్తూ హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కోర్టు ఆవరణలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సెక్రెటరీ మట్టేల తిరుపతి మాట్లాడుతూ న్యాయ వ్యవస్థను, న్యాయవాదులను కించపరుస్తూ పోలీసులు మాట్లాడిన తీరును ఆయన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కలీంపై పరుష పదజాలంతో మాట్లాడి దాడి చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయవాదుల మీద జరుగుతున్న దాడులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే న్యాయవాదుల రక్షణ కోసం చట్టం కూడా వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పులుగు లింగారెడ్డి, భూమిరెడ్డి, వై అరుణ్ కుమార్, జీ నరసింహస్వామి, శ్రీనివాస్, ఏ లింగమూర్తి, సిహెచ్ భాను కిరణ్, ఏం రాజేందర్, మురళి, మౌనిక, సౌమిత్ర, హరిహరన్, కళ్యాణ్, కుమార్, ఆస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలు సద్వినియోగపరచుకోండి

## డాక్టర్ పుల్లారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించబడునని, ఈ సేవలను మండల ప్రజలు సద్వినియోగపరచుకోగలరని దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్. పుల్లారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్ ద్వారా నిర్వహించే ఈ రక్త పరీక్షలు.. ఈనెల 4, 8, 11, 14, 15, 17, 19, 22, 24, 26 %డ% 29 వ తేదీలలో నిర్వహించబడునని ఈ రక్త పరీక్షలకు చేయించుకునేవారు వారి ఆధార కార్డు వెంట తెచ్చుకోవాలని తెలియజేశారు.

## దశదిన కార్యక్రమానికి హాజరైన చేకూరి గణేష్ మాదిగ

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: అక్టోబర్ 03:నల్లగొండ జిల్లా



నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పొట్లపల్లి చిన్న స్వామి గౌడ్ మాతృమూర్తి పొట్లపల్లి చంద్రమ్మ దశదిన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ హాజరైన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఏర్పుల సైదులు, చేకూరి మల్లేష్ ,ఏర్పుల నరేష్ ,ఏర్పుల యాద నరసింహ ,ఏర్పుల గణేష్ ,ఏర్పుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరి మండల పరిధిలో పలు రోడ్లు నూతన భవనములకు "శంకుస్థాపన"

ముఖ్య అతిథులుగా
పంచాయతీరాజ్ మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు ధనసరి అనసూయ "సీతక్క"
ఎంపీ కడియం కావ్య
వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు
వరంగల్, అక్టోబర్ 03 (ప్రజా గొంతుక):



పర్వతగిరి మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా చెట్లను నాటి అనంతరం ప్యాక్స్ నూతన భవనము మరియు 500మెట్రిక్ టన్నుల గోదాముల మరియు శంకుస్థాపన చేసి అనంతరం పర్వతగిరి మండల పరిధిలోని కొంకపాక నుంచి షాపూర్ వరకు 2కోట్ల రూపాయలతో రోడ్డు మరియు కొంకపాక నుంచి జమాల్ పురం వయ్యా వడ్లకొండ చెరువు వరకు 2కోట్ల 57 లక్షలతో వేసే రోడ్డు మరియు జమాల్ పురం నుంచి వడ్లకొండ 2కోట్ల 40 లక్షల రూపాయలతో రోడ్డు మరియు పిఆర్ రోడ్డు నుంచి చింతకుంట తండా వరకు 2కోట్ల రూపాయలు రోడ్ల మరియు అనాంతరం నుంచి నల్లబెల్లి వరకు 70 లక్షల రూపాయలతో వేసే రోడ్డు అనాంతరం గ్రామం నుంచి లోహిత వరకు 1కోటి 80లక్షల రూపాయలతో వేసే రోడ్లకు శంకుస్థాపన చేసిన పంచాయతీరాజ్ మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు ధనసరి అనసూయ "సీతక్క" మరియు ఎంపీ కడియం కావ్య లతో కలిసి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పంచాయతీ రాజ్ శాఖ నుంచి సుమారు 12కోట్ల రూపాయల నిధులు కేటాయించిన మంత్రి సీతక్క కు కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుఇచ్చిన మాట ప్రకారం కట్టు బడి ఉండి రాష్ట్రంలో ఒక్కటి ఒక్కటి 6గ్యారంటీలను పేదలకు అందిస్తున్న గొప్ప ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు. అలాగే పర్వతగిరి మండల కేంద్రంలో 24 గంటల పీహెచ్ ఆసుపత్రి ఉంది దాని 30 పడుకల ఆసుపత్రి గా మార్చేందుకు సీఎం శ్రీ రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క, ఎంపీ కావ్య కృషి చేయాలన్నారు. పర్వతగిరి గడ్డన పుట్టి మొన్న పారిస్ ఒలంపిక్ లో పరుగు పందెంలో 3వ స్థానం సాధించి రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీస్కొని వచ్చిన జీవంజీ దీప్తి కి అభినందనలు తెలియజేయడం జరిగింది.రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం లోనే అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ బీజేపీ పార్టీల నాయకులు ఓర్వలేక మహిళల ప్రజా ప్రతినిధులను చూడకుండా అగౌర్వ పరుస్తున్నారు. ప్రతిపక్ష నాయకులు మరల ఇలాంటివి పునరావృతమైతే మా పార్టీ నాయకులు కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టేస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, స్టేట్ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, ప్యాక్స్ ఛైర్మన్ల ప్రజా ప్రతినిధులు అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు. డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన డాక్టర్ తెల్లం

ప్రజా గొంతుగా న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలంలో వివిధ కాలనీలో రోడ్లు మరియు డ్రైనేజ్ పనులకు శంకుస్థాపనలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.శాంతినగర్ కాలనీ, సుభాష్ నగర్ కాలనీ, అశోక్ నగర్ కొత్త కాలనీ, ఎ ఎస్ ఆర్ కాలనీ, ఆదర్శనగర్ కాలనీ, అభయ ఆంజనేయ స్వామి పార్క్ ఎదురుగా డ్రైనేజీ మరియు కాలనీలో రహదారి లేక ఇబ్బంది పడుతున్నమని కాలనీవాసులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ని కలిసి వారి సమస్యలు పై వినతి పత్రం సమర్పించారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.కాలనీవాసులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి బ్రహ్మ రథం పట్టారు.ఎ ఎస్ ఆర్ కాలనీ వాసుల 20 ఏళ్ల నాటి కలను నెరవేర్చిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సుభాష్ నగర్ కాలనీలో అయ్యా మీరు ఎమ్మెల్యే అయ్యాక మొన్న వర్షాలకు గోదావరి వరద నీరు కాలనీలోకి రాకుండా కరకట్ట నిర్మించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. మీలాంటి ఎమ్మెల్యేని గెలిపించుకోవడం మాకు ఆనందంగా ఉందని తెలిపారు.అశోక్ నగర్ కాలనీలో కరెంటు స్తంభాలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుపగా అధికారులతో తో మాట్లాడి కరెంటు స్తంభాలు వేయాలని ఆదేశించారు.

# మంత్రి సీతక్క కు ఘన స్వాగతం పలికిన "ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు"

మంత్రి ధనసరి అనసూయ "సీతక్క" ఎంపీ కడియం కావ్య లకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించిన
వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు
స్టేట్ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి రెడ్డి
వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ
వరంగల్, అక్టోబర్ 03 (ప్రజా గొంతుక):



పర్వతగిరి మండల పరిధిలోని పలు గ్రామాలలో పంచాయతీరాజ్ శాఖ నిధులతో నిర్మించబోతున్న రోడ్లకు శంకుస్థాపన చేసే కార్యక్రమానికి విచ్చేసిన పంచాయతీ రాజ్ మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు ధనసరి అనసూయ "సీతక్క" ను ఎంపీ కడియం కావ్య లను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు స్టేట్ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి రెడ్డి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పర్వతగిరి మండల పరిధి ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో " బతుకమ్మ వేడుకలు ప్రారంభం


వసంత్ విహార్ పేస్-1 కాలనీలో లో బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్,బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్
ప్రజా గొంతుక / రంగా రెడ్డి బ్యూరో



బడంగ్ పేట్ మున్సిపాలిటీ లోని 28వ డివిజన్ వసంత్ విహార్ పేస్-1 కాలనీలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ప్రారంభించిన కార్పొరేటర్,బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్.లో బతుకమ్మ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. వసంత్ విహార్ పేస్-1 కాలనీలో మహిళలు ఆధ్వర్యంలో వేడుకలు జరిగగా, మహిళలు అందరు రంగు రంగు చీరాలతో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. తొమ్మిది రోజులపాటు తొమ్మిది రకాల నైవేద్యాలతో తెలంగాణ అంతటా, బతుకమ్మ సందడి నెలకొంది. తొమ్మిది రోజులపాటు రోజుకు ఒక రకమైన నైవేద్యాన్ని బతుకమ్మకు సమర్పిస్తారు. మొక్కజన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు తొమ్మిది రోజులు బతుకమ్మకు నైవేద్యంగా సమర్పించడం సంప్రదాయం. మొదటి ఎనిమిది రోజులు ఈ నైవేద్యం తయారీలో యువకులు, యువతులు పాల్గొంటారు.తొమ్మిది రోజులపాటు బతుకమ్మను పూజించిన మహిళలు చివరి రోజైన సద్దుల బతుకమ్మ నాడు బడంగ్ పేట్ మున్సిపాలిటీ లోని స్థానిక చెరువులలో నిమజ్జనం చేస్తారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు యెన్నం కిష్టా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. భీమ్ రెడ్డి, ఆమడపురం రాజు గౌడ్, పోచయ్య, వేణు గోపాల్ గౌడ్, కె. శ్రీ హర్ష, ఎన్.శ్రీనివాస్, మనీ, శ్రీనివాస్ రెడ్డి, రామావత్ శేఖర్, ఎస్. శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, కొండల్ రెడ్డి, తిరుమలయ్య, హేమ్లా నాయక్,వెంకటేష్, సాయిరాం,మదన్ మోహన్, రోహిత్, చారి, శ్రీశైలం, పర్వతయ్య, బిక్షపతి, వెంకట్ గౌడ్, రవి, నాగ రాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి అండగా ఎమ్మెల్యే

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



ఎలిగేడు మండలం, సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన శ్రీహరినాథ్ అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో చేరగా శ్రీహరినాథ్ కి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయక నిది నుండి రూ.75,000 డెబ్బై ఐదు వేల రూపాయల ఎల్ ఓ సి చెక్కును గురువారం రోజున శివపల్లి గ్రామంలోని తన నివాసంలో వారి కుటుంబ సభ్యులకు అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రసూన్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ

కొన్ని అనివార్య కారణాలవల్ల విస్తృత సేవలు అందించలే.
సంగెం గోపాల్ రెడ్డి వెల్లడి.
ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో



ప్రసూన్ రెడ్డి జయంతి సందర్భంగా ప్రసున్ కన్స్ట్రక్షన్ నిర్వాహకుడు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణి నిర్వహించారు.ప్రతి ఏట వివిధ గ్రామాల నుండి సంగెం గ్రామంలో తన నివాసం వద్ద 150 మంది మహిళలకు చీరలు పంపిణి చేసి విందు ఏర్పాటు చేసారు . అధిక సంఖ్యలో మహిళలు ప్రజలు తరలివస్తే పలు సమస్యలు తలెత్తుతాయని ఉద్దేశంతో ఈ సంవత్సరం నిర్వహించొద్దని భావించాం....కానీ మహిళలు అధిక సంఖ్యలో రావడంతో పంపిణీ చేయకపోతే నిరాశ కలుగుతుందని భావించి ఈ కార్యక్రమం చేశామని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

# చౌటుప్పల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించిన సెంట్రల్ క్వాలిటీ టీం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు నిర్వహించిన కాయకల్ప కు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన నిర్వహణ పద్ధతిలో గాను 30 పడకల హాస్పిటల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చౌటుప్పల్ దక్కించుకుంది ప్రతిష్టాత్మక కాయకల్ప లక్ష్య మరియుఎన్ క్యూ ఏ ఎస్ అవార్డులను దక్కించుకుంది.ఇక్కడి పరిసరాలలో పచ్చదనం పారిశుద్ధ్యం నిర్వహణ ఆసుపత్రిలోని టాయిలెట్లు వార్డులు ఆపరేషన్ థియేటర్ మరియు ఫార్మసీలో ల్యాబ్ లలో జరిగే వైద్య పరీక్షల సమయంలో అనుసరిస్తున్న సురక్షిత విధానాలు బయోమెడికల్ వేస్ట్ నిర్వహణ పద్ధతుల వంటి వాటిపై కాయకల్పకు సంబంధించిన స్టేట్ క్వాలిటీ టీం మరియు ఎన్ క్యూ ఏ ఎస్ సంబంధించిన సెంట్రల్ క్వాలిటీ టీం ఇక్కడి వైద్యులు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఈ యొక్క ఆనందాన్ని ఆసుపత్రి వైద్యాధికారులు మరియు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు ప్రజలు ప్రజాప్రతినిధులు సహ అధికారులు సహాయ సహకారాలతో ఇంకా మెరుగైన వైద్య సేవలకు కృషి చేస్తామని అన్నారు మనకు కాయకల్ప రెండుసార్లు ఎన్నిక జరిగింది ఈ సందర్భంగా హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ అలివేలు మరియు ఇతర వైద్యులు నర్సింగ్ ఆఫీసర్స్ ఫార్మసీలు ల్యాబ్ టెక్నీషియన్స్ ఇతర సిబ్బంది అంశం వ్యక్తం చేశారు మరియు వీళ్ళందరి సమిష్టి కృషితోనే ఈ యొక్క అవార్డులు సొంతం చేసుకున్నామని సూపరిండెంట్ హర్షం వ్యక్తం చేశారు

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని పరామర్శించిన సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ కమిటి..

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



ఇటీవల పితృవియోగం చెందిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ని సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ కమిటి ఆధ్వర్యంలో దైవ సేవకులు గురువారం పరామర్శించారు.అనంతరం పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ ఆదరణ కొరకు ప్రార్ధించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మా కుటుంబమును పరామర్శించుటకు వచ్చినందుకు ధన్యవాదములు తెలిపారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన వారిలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ ,సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మీసాల గోవర్ధన్, గౌరవ అధ్యక్షులు రేవ.కే.శ్రావణ్ కుమార్,కోదాడ నీయోజక వర్గ అధ్యక్షులు బిషప్ సుదర్శన్,వర్కింగ్ కుక్కల జోసఫ్ , వైస్ ప్రెసిడెంట్ రామారావు,హుజూర్ నగర్ నీయోజక వర్గ అధ్యక్షులు పాస్టర్ శామ్యూల్ గుండు , సహదారులు రాంబాబు,ఉప అధ్యక్షులు దాస్ బాబు, కోర్డినేటర్ సత్యానందం, జాయింట్ సెక్రటరీ పాస్టర్ జీవన్ కుమార్,కమిటి మెంబర్ నకిరికంటి రూబెన్సూర్యాపేట జిల్లా నియోజక వర్గ అధ్యక్షులు జలగం డేవిడ్ రాజు,జిల్లా కోశాధికారి పాస్టర్ పూజర్ల శామ్యూల్ కిరణ్ ,సూర్యాపేట పట్టణ అధ్యక్షులు పాస్టర్ కె. కరుణాకర్ ,ప్రధాన కార్యదర్శి సాల్మన్ లింగ నాయక్ , కోశాధికారి పేరాల రాజారత్నం , రూరల్ అధ్యక్షులు జీ. సాల్మన్ రాజు, చివ్వెంల అధ్యక్షులు పెరిక దాసు, ఆత్మకూరు అధ్యక్షులు కోట శాంసన్,మోతే మండల అధ్యక్షులు ఎల్.లాజరు,కోదాడ పట్టణ అధ్యక్షులు పాల్ చారీ మరియు తదితర పాస్టర్స్ పాలుపొందినారు.

# సకల జనులకు అండగా ఆర్పీఐ పార్టీ

ఘనంగా ఆర్పీఐ అథవాలె పార్టీ 68వ ఆవిర్భావ వేడుక లో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్
వరంగల్, అక్టోబర్ 03 (ప్రజా గొంతుక):




హనుమకొండ పట్టణ కేంద్రంలోనీ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పీఐ) 68వ ఆవిర్భావం సందర్భంగా పెద్దఎత్తున కార్యకర్తలు అంబేద్కర్ వాదుల సమక్షంలో కేక్ కట్ చేసి ఆవిర్భావ వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్ మాట్లాడుతూ.. ఈరోజు నుండి తెలంగాణ రాష్ట్రంలో ఆర్పీఐ పార్టీ తరపున లక్ష సభ్యత్వాల కార్యక్రమం మొదలుపెట్టడం జరుగుతుందని, నెలలో వచ్చే 20 తారీకు వరకు పూర్తి చేసి ఆరోజు జాతీయ అధ్యక్షుడు రాందాస్ అథవాలె కు అందజేస్తామని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి పక్కా ఇండ్లతో పాటు నిరుపేదలను గుర్తించి భూమి పంచే బాధ్యత ఆర్పీఐ పార్టీ తీసుకుంటుందని అథవాలె అన్నారని గుర్తు చేసారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సరిగొమ్ముల స్నేహలత, ఆర్పీఐ రాష్ట్ర నాయకుడు పిల్లి క్రిస్టఫర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర చంద్రమౌళి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు వక్కల కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎస్తేరు, హనుమకొండ పట్టణ అధ్యక్షుడు రేణిగుంట్ల శ్యాంసుందర్, జిల్లా యువత అధ్యక్షులు సౌరం రఘు, జిల్లా నాయకులు మంద రాజశేఖర్, ఓరుగంటి స్వామి, బుర్రి విజయ్, జన్ను భరత్, దుప్పటి ప్రమీల, సామెల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఆర్ బాక్స్ క్రికెట్ స్టేడియం ప్రారంభోత్సవం

/ప్రారంభం చేయనున్న చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రాజు చేతుల మీదుగా శుక్రవారం రోజున ఆర్ బాక్స్ క్రికెట్ స్టేడియం ప్రారంభోత్సవం కానుందని తెలిపారు.ఈ సందర్భంగా ప్రోప్రేటర్ చెరుకు రాకేష్ గౌడ్ మాట్లాడుతూ..క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి ఉండడంతో చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఉన్న యువకుల కోసం ఈ యొక్క ఏఆర్ బాక్స్ క్రికెట్ స్టేడియం ను చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల బాలాజీ దేవస్థానం కు ఎదురుగా ఉన్న హెచ్ఎండి వెంచర్ పక్కన ప్రారంభిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. మున్సిపాలిటీ వ్యాప్తంగా యువకులు ఈ బాక్స్ క్రికెట్ స్టేడియాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవానికి చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారని తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువకులు పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు

వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక



వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. వరి కొనుగోలు, డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకం పై గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డి.జి.పి తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ సారి సన్న రకం వరి ధాన్యానికి రైతులకు క్వింటాలుకు రూ.500 చొప్పున అదనంగా ఇవ్వడం జరుగుతుంది కాబట్టి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం వేరు వేరు గా కొనాలని సూచించారు. తాలు తరుగు అని తరుగు తీసే కొనుగోలు కేంద్రాలు లేదా మిల్లుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో తరుగు తీయడానికి వీలు లేదన్నారు. ధాన్యం వర్షాలకు తడిచిపోకుండ అవసరమైన తాడ్పలిన్ లు అందుబాటులో ఉంచుకోవడమే కాకుండా ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సి.యం.ఆర్ రైస్ వంద శాతం ఇవ్వని మిల్లులకు వరి కేటాయించవద్దని ఆదేశించారు. డి.ఎస్సి అభ్యర్థులకు అక్టోబర్ 9వ తేదీన హైదారాబాద్ లోని లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియంలో నియామక పత్రాలు అందజేయనున్నందున రెండు రోజుల్లో ధ్రువ పత్రాల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో 300 కు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక నిర్దిష్ట నెంబర్ కేటాయించి వరి బస్తాల పై కొనుగోలు కేంద్రం నెంబరుతో పాటు సన్న రకమా దొడ్డు రకం ధాన్యం అనే వివరాలు ముద్ర వేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం తడిచిపోకుండా ఆరు గంటల ముందుగానే వాతావరణ రిపోర్టు సంబంధిత కొనుగోలు కేంద్రానికి సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సరిపడా గన్ని బ్యాగులు, టార్పాలిన్ లు, వరి ఆరబెట్టి మొబైల్ యంత్రాలు, తాలు వేరు చేసే యంత్రాలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఒక ఫిర్యాదు కేంద్రం, కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎవరైనా రైతులు దొడ్డు రకం వడ్లను సన్న రకం వడ్లు అని వాదిస్తే వెంటనే పరిష్కరించేందుకు మైక్రో మీటర్ తో వ్యవసాయ విస్తీర్ణాధికారి లేదా మండల వ్యవసాయ అధికారి సిద్ధంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో 1,87,097 ఎకరాల్లో వరి సాగు చేయడం జరిగిందని, అందులో దాదాపు 3.89 లక్షల మెట్రిక్ టన్నులసన్న రకం, 1.4 లక్షల మెట్రిక్ టన్నులు ఏ గ్రేడ్ వరి పంట వచ్చే అవకాశం ఉన్నట్లు తెలియజేశారు. డి.ఎస్సి పై మాట్లాడుతూ రెండురోజుల్లో 1:3 నిష్పత్తి లో పిలిచిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి జిల్లాలోని ఖాళీల ప్రకారం ఉపాధ్యాయ పోస్టుల నియామకం పూర్తి చేయడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా ఎస్పి ఆర్. గిరిధర్, అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలక్టర్ రెవెన్యూ యం నగేష్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, సివిల్ సప్లై అధికారి కాశి విశ్వనాథ్, డి.యం. ఇర్ఫాన్, కో ఆపరేటివ్ అధికారి ప్రసాద్ రావు, మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, అడిషనల్ డి.ఆర్డీఓ అరుణ, డి ఎస్పీ వేంకటేశ్వర రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డి.ఏ. స్సి. అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలు జాగ్రత్తగా పరిశీలన చేయండి. జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. అక్టోబర్. 02.24.



2024 లో క్వాలిఫై అయిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్ లో ధ్రువీకరణ పత్రాల పరిశీలన తీరును గురువారం రోజున కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 1240 మంది అభ్యర్థులు క్వాలిఫై అయ్యారని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అందరి ధ్రువీకరణ పత్రాలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 5 లోగా పరిశీలన పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నందున సర్టిఫికెట్ల పరిశీలనకు 10 టీమ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖాధికారి రాజు, తదితరులు ఉన్నారు.

# ధాన్యంకోనుగులు కేంద్ర లలో పటిష్ట ఏర్పాట్లు చేయండి. సీఎం రేవంత్ రెడ్డి

## కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ లో వెల్లడి. ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. 02.24.




ధాన్యం కొనుగోలుకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలి..... సీఎం రేవంత్ రెడ్డిప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సీరియల్ నెంబర్ కేటాయించాలిసన్న, దొడ్డు రకాల ధాన్యానికి వేరు వేరు కౌంటర్, కాంటాలు ఏర్పాటుకొనుగోలు సమస్యలు తెలిపేందుకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల వ్యవధిలో రైతులకు చెల్లింపులుధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ లు ప్రతిరోజు తనిఖీ చేయాలిదసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి చేయాలిధాన్యం కొనుగోలు ఏర్పాట్లు , డీఎస్సి సర్టిఫికెట్ వెరిఫికేషన్, అపాయింట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎంఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ సంబంధించిన ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కు సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు, డీఎస్సి సర్టిఫికెట్ వెరిఫికేషన్, అపాయింట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియపై సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, డిజిపి , ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు సంబంధించిన అంశాలను వివరిస్తూ ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ధాన్యం కొనుగోలులో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలు, సన్న రకం దాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ తదితర అంశాలను వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు సంబంధించి జిల్లాలో పటిష్ట కార్యాచరణ తీసుకోవాలని అన్నారు. 7 వేల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు, కాంటాలు ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సీరియల్ నెంబర్ ఏర్పాటు చేయాలని, రైస్ మిల్లులకు తరలించే ధాన్యం బస్తాలపై ఆ సీరియల్ నెంబర్ వేయాలని అన్నారు. సన్న రకం ధాన్యం బస్తాలపై తప్పనిసరిగా సీరియల్ నెంబర్ ఉండాలని సీఎం తెలిపారు.ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గోనె సంచులు అందుబాటులో ఉండేలా కమీషనర్ చర్యలు తీసుకోవాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచి పోకుండా టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులలో ప్రచారం కల్పించాలని, అదే విధంగా సన్న రకం దాన్యం గుర్తింపు పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. బస్తాలలో నింపిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు మిల్లులకు తరలించేలా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని, ప్రతి రోజు పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో వచ్చే ఇబ్బందుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. రాష్ట్ర బార్డర్ల వద్ద పోలీసులు అప్రమత్తం కావాలని, ఇతర రాష్ట్రాల నుంచి మన వద్దకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. తాళ్ళు, తరుగు అంశంలో అవకతవకలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారులు ప్రతి రోజు కలెక్టర్ లతో కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షించాలని అన్నారు. సీ.ఎం.ఓ. అధికారులు సైతం నిరంతరం ధాన్యం కొనుగోలును పరిశీలించాలని, రెగ్యులర్ గా నివేదికలు అందించాలని అన్నారు. వాతావరణ శాఖ సమన్వయం చేసుకుంటూ పని చేయాలని, వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు అవసరమైన సూచనలు ముందస్తుగానే అందజేయాలని, ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలని సీఎం తెలిపారు. 11,652 టీచర్ల భర్త కోసం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి విజయవంతంగా పరీక్షలు నిర్వహించి 1:3 క్రింద ఎంపిక చేసి ఫలితాలు ప్రకటించామని, ఇప్పటి వరకు 9090 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లు వెరిఫికేషన్ జరిగిందని అన్నారు. 2 రోజుల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి కావాలని, జిల్లా కలెక్టర్లు దీనిని ప్రాధాన్యత అంశంగా పూర్తి చేయాలని అన్నారు. లిరాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్ధవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. దొడ్డు రకంధాన్యానికి ప్రపంచంలో డిమాండ్ తగ్గిపోతుందని, కేంద్ర ప్రభుత్వం కూడా కొనుగోలు తగ్గించిందని అన్నారు. ప్రజలకు అందించే రేషన్ బియ్యం అక్రమ రవాణా, దుర్వినియోగాలను అరికట్టేందుకు జనవరి నుంచి సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో తెలంగాణ వ్యాప్తంగా 60 శాతం మేర సన్న రకం ధాన్యం సాగు చేశారని, ప్రభుత్వం 91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనాతో చర్యలు తీసుకుంటుందని, దాదాపు 47 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వడ్లను కొనుగోలు చేయబోతున్నామని అన్నారు. జిల్లా స్థాయిలో అవసరాల మేరకు నూతన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ద ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. మిల్లర్ల వద్ద ఎటువంటి ధాన్యం కోతలు జరగవద్దని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, అవసరం మేరకు కొనుగోలు కేంద్రాలను పెంచాలని, సన్న వడ్లను సెపరేట్ గా పెట్టాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటించాలని అన్నారు. ప్రతీ కేంద్రానికి ఒక వ్యవసాయ విస్తరణ అధికారిని %అ% నియమించాలని, ప్రతీ ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఒక ఇన్చార్జి నీ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ కి బహిరంగ క్షమాపణ చెప్పాలి కొండా సురేఖ

## బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



పెద్దపల్లి పట్టణం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మంత్రి కొండ సురేఖ కేటీఆర్ పైన చేసిన అనుచిత వాక్యాలకు నిరసన గా ఆందోళన చేపట్టారు పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష మాట్లాడుతూ,,నిన్న ఎంగిలి పువ్వుల బతుకమ్మ వేడుకలు జరుపుకుంటుంటే మంత్రి కొండ సురేఖ కేటీఆర్ ని నోటికి వచ్చినట్టు మాట్లాడడం జరిగిందని మన తెలంగాణ ఎట్లా ముందుకు అభివృద్ధి చెందాలే అనే విషయాలు మాట్లాడాలి కానీ ప్రతిపక్షం నాయకుల పైన బురుద జల్లడానికి ప్రయత్నిస్తున్నారు.తెలంగాణ మంత్రి హెూదాని భ్రష్టు పట్టించే విధంగా కొండా సురేఖ వ్యవహరిస్తున్నారు.కేటీఆర్ పై ఇంకో సారి తప్పుడు మాటలు చెప్పితే మేము ఊరుకునేది లేదని హెచ్చరించారు.పేదల ఇళ్ల ను కూలుస్తున్న హైడ్ర కు వ్యతిరేకించిన బి అర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తుంటే దాన్ని దారి మళ్లించేందుకే మంత్రి కొండా సురేఖ అనుచిత వాక్యాలు చేసిందని అన్నారు.ప్రతిపక్ష పార్టీలను అణగదొక్కాలని చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి డైవర్షన్ పాలిటిక్స్ ఎక్కువయ్యాయని అన్నారు.ఎన్నికలలో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎ ఒక్కటి నెరవేర్చలేకపోయారు.మోసపూరిత వాగ్దానాల తో అధికారం లోకి వచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తే ప్రతిపక్ష పార్టీల పై కేసులు పెడుతున్నారు బతుకమ్మ పండుగకు రెండు చీరల చొప్పున అందిస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చెయ్యడం లేదని అన్నారు. మోసపూరితమైన మాటలు చెప్పుతూ జనాలను మోసం చేస్తూఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్ లైశెట్టి బిక్షపతి, తెలంగాణ జాగృతి నాయకుడు భూమేష్, బి ఆర్ ఎస్ నాయకులు భీరం రవి, గాజుల రమేష్,అజీమ్, పల్లె రాకేష్, మహేష్, సతీష్, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తపస్ నర్సాపూర్ డివిజన్ ఇంచార్జిగా నాయినినరేందర్ గౌడ్ .

**నర్సాపూర్ . ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 03:**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నర్సాపూర్ డివిజన్ ఇన్చార్జిగా నాయిని నరేందర్ గౌడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముర్తూజ్ పల్లి, కౌడిపల్లి మండలం ఎన్నికైనట్లు తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ నర్సాపూర్ డివిజన్ లో తపస్ అభివృద్ధికి కృషి చేస్తానని, రాష్ట్ర, జిల్లా ఆదేశాలను పాటిస్తూ, విద్యా, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు అన్నారు.

# శ్రీరాంపూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి...

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**పెండింగ్ భూ సమస్యలు సకాలంలో పరిష్కరించాలి**

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



మండలంలోని పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ శ్రీరాంపూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు ,భూసేకరణ, వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు.మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో మండల తహసిల్దార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన దేవి శరన్నవరాత్రోత్సవాలు.

**శివంపేట. ప్రజా గొంతుకు న్యూస్, అక్టోబర్ 03:**



మెదక్ జిల్లా. శివంపేట మండల వ్యాప్తంగా దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి శివ్వంపేట లో శ్రీ కోదండ రామాలయం లో దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహానికి శాస్త్రుల రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరించి అమ్మవారికి దీప ధూప మహా నైవేద్యం సమర్పించారు మొదటి రోజు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వంజరి రాకేష్, శివ ,మనోహర్, శ్రీకాంత్, విక్రమ్, సతీష్ ,అరవింద్,అక్షిత్, చత్రపతి, ప్రవీణ్, శ్రీనివాస్, నవీన్, సతీష్, వంశీ, సాయిచరణ్, వేణు చారి, హరీష్, నందు దుర్గ భవాని ఉత్సవ కమిటీ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు కానిస్టేబుళ్లు సస్పెన్షన్

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక**




వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పిసి : 2398 రాకేష్ హైదరాబాద్ కు గణేష్ బందోబస్తు వెళ్లి బందోబస్తు పూర్తయిన తర్వాత తిరిగి మళ్ళీ పోలీస్ స్టేషన్లో రిపోర్టు చేయనందున మరియు ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం బిజినెస్ చేస్తున్నందున పోలీసు కానిస్టేబుల్ రాకేష్ ను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.అదేవిధంగా పానగల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పిసి. 2234 రామకృష్ణ ఎక్కువ అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి, అధికారుల నుండి ఎటువంటి అనుమతి లేకుండా, విధులకు హాజరుకానందున పోలీసు కానిస్టేబుల్ రామకృష్ణ ను శాఖపరమైన క్రమశిక్షణ చర్యల్లో భాగంగా అంతర్గత విచారణలో ఉద్యోగుల తప్పిదం ఉందని ఉద్యోగులను విధుల నుండి తొలగిస్తూ సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసు అధికారుల పనితీరును, సమాజంలో వారి ప్రవర్తనను పోలీస్ శాఖ నిశితంగా పరిశీలిస్తుందని, పోలీస్ శాఖలో పనిచేస్తూ ఇలాంటి చర్యలను ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ప్రశాంతమైన వాతావరణంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు... పోత్కపల్లి ఎస్ ఐ జి. అశోక్ రెడ్డి

**రామగుండం పోలీస్ కమిషనర్ఎం శ్రీనివాస్ ఐపిఎస్.**




పెద్దపల్లి ఏసిపి జి. కృష్ణ .మరియు సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి ఆదేశానుసారము ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గామాత ప్రతిష్టచాలనుకునే వారు సంభందింత పోలీస్ స్టేషన్ నుండి అనుమతి తీసుకోవాలి. దుర్గామాత విగ్రహాల కమిటీ మెంబర్ల పేర్లు అడ్రస్, సెలఫోన్ నంబర్లు పోలీసు స్టేషన్ లో ఇవ్వాలి. ఎలక్ట్రిసిటి డిపార్ట్మెంట్ వారి పర్మిషన్ తీసుకుని కరెంటు వాడాలి. దుర్గామాత మండపాల వద్ద సత్ప్రవర్తన కలిగిన వాలంటీర్లను నియమించాలి.

విగ్రహాలు ఏర్పాటు చేసిన వారు మండపాల అగ్ని ప్రమాదం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి ఇబ్బంది కలుగకుండా భక్తికి సంబంధించిన పాటలు మాత్రమే వేయాలి.దుర్గామాత మండపాలు యొక్క విగ్రహ ప్రతిష్ట నుండి మొదలుకొని నిమజ్జనం వరకు సంబంధిత ఆర్గనైజర్స్ పూర్తి భద్యత వహించవలెను.పెద్దలు నిర్ణయించిన తేదీ లోపల నిమజ్జనం పూర్తి చేయాలి. మండపాల వద్ద కొత్త వ్యక్తులు సంచరించినచో మరియు ఎటువంటి చిన్న సమాచారం ఉన్నా మీ దగ్గరలోని పోలీసులకు తెలుపండి లేదా డయల్ 100 కు ఫోన్ చేసి తెలుపగలరు. దుర్గామాత మండపము వద్ద బ్యారికేటీంగ్ కట్టాలి. రెచ్చగొట్టే పోస్టర్లు గాని, బ్యానర్లు గాని, కరపత్రాలను గాని పంచకూడదు, అంటించకూడదు. సోషల్ మీడియాలో వచ్చే అనవసర వదంతులను, పుకార్లు నమ్మరాదు. దుర్గ మాత విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో షీ టీం సిబ్బంది మాఫ్టీ లో గమనిస్తూ ఉంటారు. గ్లూకోస్ పెట్రో కార్స్ మరియు నైట్ పెట్రోలింగ్ అధికారులు విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలను అధికారులు సందర్శిస్తుంటారు. ప్రజల సౌకర్యం కొరకు పోలీసు నిఘా, భద్రత ఏర్పాటు చేయడం జరిగినది నిర్వాహకులు మరియు ప్రజలు పోలీస్ వారి సలహాలు సూచనలు పాటిస్తూ ప్రశాంతంగా దుర్గామాత పండుగ మరియు నిమజ్జనం జరుపుకోవాలని. పోత్కపల్లి ఎస్ ఐ జి. అశోక్ రెడ్డి తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లు చేయాలి.

**జిల్లా కలెక్టర్. ఆశీష్**

**ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. అక్టోబర్. 02.24.**



జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్(2024-25) 356 ధాన్యం కొనుగోళ్ళ కేంద్రాల ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోళ్ళు చేయడానికి జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ 2024-25 గాను 356 ధాన్యం కొనుగోళ్ళు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. క్వింటాలు ధాన్యానికి కనీస మద్దతు ధర గ్రేడ్-ఏ రకానికి గాను రూ.2,320/-, కామన్ రకానికి రూ. 2,300/- మరియు సన్న వడ్లు విక్రయించే రైతులకు అదనంగా క్వింటాల్ కు రూ.500/- ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను పరిష్కరించడానికి జిల్లా కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ 08468-220051 ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ జి.రాజేంధర్, అసిస్టెంట్ జిల్లా పౌరసరఫరాల అధికారి కెవైఎల్ నరసింహ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, ఆర్టీ ఒ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కో ఆపరేటివ్, మార్కెటింగ్, అధికారులు తదితరులు పాల్గొన్నార్

# ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ముత్తారం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఫ్యామిలీ డిజిటల్ సర్వే పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామాన్ని కలెక్టర్ సందర్శించి జరుగుతున్న సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేసేందుకు చేపట్టిన సర్వేలో గ్రామంలోని ప్రతి కుటుంబం వివరాలు పకడ్బందీగా సేకరించాలని, 5 రోజుల వ్యవధిలో కుటుంబ వివరాల సేకరణ పూర్తి చేయాలని, అక్టోబర్ 9న సేకరించిన వివరాల స్క్రూటినీ చేసి , అక్టోబర్ 10న ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు సంబంధించి సమాచారంతో కూడిన నివేదిక సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం ముత్తారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు, పెండింగ్ భూ సమస్యల వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. ముత్తారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు.అనంతరం రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఔట్ పేషెంట్ విభాగం ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, మందుల పంపిణీ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్.సి.డి సర్వే అమలు అవుతున్న తీరు , ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అవసరమైన మేర మందుల స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రోగులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ తనిఖీలలో ముత్తారం తహసిల్దార్ సుమన్, ఎంపీడీవో సురేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొంతన్ పల్లి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు.

నిత్య మహా అన్నదాన కార్యక్రమం కైలాస్ రూపారాణి – రామచంద్రం మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో,
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 03:




మెదక్ జిల్లా.శివంపేట మండలం, కొంతన్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులపాటు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని గ్రామ వాస్తవ్యులు కైలాస్ స్వరూపారాణి రామచంద్రం గుప్తా మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని దేవి శరన్నవరాత్రోత్సవాల ఉత్సవ కమిటీ తెలపడం జరిగింది. అందరూ ఆహ్వానితులే అమ్మవారిని దర్శించుకొని అమ్మవారిని పెన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని అన్నదాన ప్రభువు కైలాస్ స్వరూప రాణి రామచంద్ర గుప్తా దంపతులు గ్రామ ప్రజలకు స్వాగతం సుస్వాగతం తెలిపారు.

# అహల్య యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్:
అక్టోబర్ 03: హాలియా



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం లో దేవి నవరాత్రి ఉత్సవాలను గురువారం హాలియా మున్సిపాలిటీలోని అంగడి బజార్లో అహల్య యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వాసికర్ల వినయ్ రెడ్డి, విజయ్, గుర్రం అమరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దివంగత మాజీ మంత్రి రత్నాకర్ రావు విగ్రహ ఆవిష్కరణకు తరలిరండి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



దివంగత నాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి దివంగత నాయకుడు జువ్వాడి రత్నాకర్ రావు కాంస్య విగ్రహ ఆవిష్కరణకు కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ పశు వైద్య కళాశాల వేదిక వద్దకు ఉదయం పదకొండు గంటలకు ప్రజలు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తరలి రావాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పిలుపునిచ్చారు.గురువారం కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుచు కోరుట్ల ప్రాంత అభివృద్ధికి జువ్వాడి రత్నాకర్ రావు చేసిన కృషి వెలకట్టలేనిదని అన్నారు.ఈ విగ్రహ ఆవిష్కరణకు మంత్రులు ఎమ్మెల్యే లు ఇతర ప్రజా ప్రతినిధులు హాజరు అవుతున్నారని పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావలసిందిగా కోరారు.ఈ సమావేశంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరమాండ్ల సత్యనారాయణ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వగంధ వల్ల మనకు కలిగే అద్భుతమైన ప్రయోజనాలు..!

ప్రజాగొంతుక ప్రతినిధి. కామారెడ్డి. 02.24.




1.క్యాన్సర్

అశ్వగంధలో విథఫెరిన్ అనబడే సమ్మేళనం ఉంటుంది. ఇది క్యాన్సర్ కణాలను పెరగకుండా చేస్తుంది. క్యాన్సర్ రాకుండా చూస్తుంది. బ్రెస్ట్, లంగ్, కోలన్, బ్రెయిన్, ఓవేరియన్ క్యాన్సర్లు రాకుండా ఉంటాయి.

2.ఒత్తిడి

అశ్వగంధ ఒత్తిడిని తగ్గించడంలో అమోఘంగా పనిచేస్తుంది. శరీరంలో శక్తిస్థాయిలు పెరుగుతాయి. ఏకాగ్రత పెరుగుతుంది. అశ్వగంధ అంటే సంస్కృతంలో గుర్రపు వాసన అని అర్థం వస్తుంది. అందువల్లే దానికి ఆ పేరు వచ్చింది. అయితే దీన్ని ఇండియన్ జిన్సెంగ్ అని, వింటర్ చెర్రీ అని కూడా పిలుస్తారు

3.వాపులు, ట్యూమర్లు

అశ్వగంధలో అధిక మోతాదుతో వితనోలైడ్స్ ఉంటాయి. అందువల్ల అశ్వగంధ వాపులను సమర్థవంతంగా తగ్గిస్తుంది. ట్యూమర్లు వృద్ధి చెందకుండా చూస్తుంది.

4.ఆందోళన

అశ్వగంధను నిత్యం తీసుకున్నట్లయితే ఒత్తిడితోపాటు ఆందోళన కూడా తగ్గుతుందని సైంటిస్టులు తెలిపారు. ఈ మేరకు కొందరు సైంటిస్టులు తీవ్రమైన స్ట్రెస్, ఆందోళనలతో బాధపడుతున్న 64 మందికి నిత్యం అశ్వగంధ ఇచ్చారు. 60 రోజుల తరువాత వారిలో ఒత్తిడి, ఆందోళన తగ్గినట్లు గుర్తించారు. అందువల్ల ఈ సమస్యలు ఉన్నవారు అశ్వగంధను నిత్యం తీసుకుంటే చక్కని ఫలితం కనిపిస్తుంది

5.సంతాన లోపం

సంతాన లోపం సమస్యతో బాధపడే వారికి అశ్వగంధ ఒక వరమని చెప్పవచ్చు. ఇది పురుషుల్లో టెస్టోస్టిరాన్ స్థాయిలను పెంచుతుంది. దీంతోపాటు జననావయవాల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. ఈ క్రమంలో పురుషుల్లో ఉండే సంతాన లోపం సమస్యలు తగ్గుతాయి. 75 మంది పురుషులకు నిత్యం అశ్వగంధను నిర్దిష్టమైన మోతాదులో ఇచ్చి కొన్ని రోజుల తరువాత వారిని పరీక్షించగా వారిలో వీర్యం ఎక్కువగా ఉత్పత్తి అయిందని వెల్లడైంది. అలాగే అందులో శుక్రకణాల సంఖ్య పెరిగిందని, వాటి కదలికలు కూడా బాగున్నాయని గుర్తించారు. అందువల్ల సంతాన లోపం సమస్య ఉన్న పురుషులు అశ్వగంధను తీసుకుంటే ప్రయోజనం ఉంటుంది.

6.రోగ నిరోధక శక్తి

అశ్వగంధను నిత్యం తీసుకోవడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరంలో వాపులు తగ్గుతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. అశ్వగంధను నిత్యం తీసుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది.

మీ ఆయుర్వేద వైద్యులు
డాక్టర్. శివశంకర్.
8978621320

# కాళేశ్వరం జోన్ స్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్

పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,
అధికారులు ,సిబ్బందిలోని ప్రతిభ గుర్తించడానికే పోలీస్ డ్యూటీ మీట్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :







తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరుగుతుంది దానిలో భాగంగా డిజిపి ఆదేశాల మేరకు కాళేశ్వరం జోన్ పరిధిలోని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి మంచిర్యాల్ జోన్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లా పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి రామగుండం పోలీస్ కమిషనరేట్ లో కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ .,ఐజి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ నిర్వహించడం జరుగుతుందని గురువారం కాళేశ్వరం జోన్ పరిధిలోని అధికారులకు మరియు సిబ్బంది కి 1. సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్‌లి లో ఫోరెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, వ్రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్ ఓరల్ టెస్ట్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రైట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్, అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్ 2.యాంటి సబొటేజ్ చెక్ ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్, 3. కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్ లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ, 4. డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్ ఈవెంట్ లో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ , నార్కోటిక్స్, సెర్చ్ మరియు పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్, పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించడం జరుగుతుంది. ఇందులో ప్రతిభ కనబరిచిన వారు అక్టోబర్ 14 నుండి18 వరకు జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సైంటిఫిక్ ఇన్వేస్టిగేషన్, ఫింగర్ ప్రింట్ ఇన్వేస్టిగేషన్ కోసం సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు అదేవిధంగా పోలీసు నైపుణ్యాలను ప్రదర్శించడానికి, సంక్లిష్టమైన కేసులు పరిష్కరించడానికి, ఆలోచనలను మార్పిడి పోలీసుల చేసుకోవడానికి తెలుసుకొనేందుకు డ్యూటీ మీట్ లో పాల్గొనేవారు ఒకరి నుండి మరొకరు అనుభవాలు పొందగలరు, వృత్తిపరమైన పనితీరు యొక్క సామర్థ్యం మరియు మెరుగుదలకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు. ప్రతిభ చూపిన వారికి రాష్ట్రాలు, జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ కు వివిధ ప్రాంతాల నుండి పోలీసు అధికారుల మధ్య మరింత సహకారం, ప్రోత్సహం లభిస్తుందని అన్నారు. పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని ఇక్కడ ఎంపికై కాళేశ్వరం జోన్ తరపున మరియు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి రామగుండం కమిషనరేట్ కు, కాళేశ్వరం జోన్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారుఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, గోదావరిఖని ఏసిపి రమేష్, సిసిఎస్ ఏసిపి వెంకటస్వామి, ములుగు ఎసిపి రాములు , ఏ ఆర్ ఏసీపీలు ప్రతాప్, సుందర్ లు, ఆర్ ఐ లు దామోదర్, వామనమూర్తి, సంపత్ మల్లేశం, శ్రీనివాస్ లు, కమీషనరేట్ పరిధి, కొమురంభీమ్ ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లా ల పోలీసు అధికారులు, సిబ్బంది, బీడి టీం, డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పక్కా కార్యాచరణతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు..... సీఎం రేవంత్ రెడ్డి







ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సీరియల్ నెంబర్ కేటాయించాలి
సన్న రకం, దొడ్డు రకం ధాన్యానికి వేరువేరు కౌంటర్ , కాంటాలు ఏర్పాటు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పక్కా కార్యాచరణతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.గురువారం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు , డీఎస్సి సర్టిఫికెట్ వెరిఫికేషన్, అపాయింట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియ పై సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, డిజిపి , ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు సంబంధించి జిల్లాలో పటిష్ట కార్యాచరణ తీసుకోవాలని అన్నారు. 7 వేల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు , కాంటాలు ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సిరియల్ నెంబర్ ఏర్పాటు చేయాలని, రైస్ మిల్లులకు తరలించే ధాన్యం బస్తాల పై ఆ సిరియల్ నెంబర్ వేయాలని అన్నారు. సన్న రకం ధాన్యం బస్తాల పై తప్పనిసరిగా సీరియల్ నెంబర్ ఉండాలని, దీనికి రెవెన్యూ కార్యదర్శులను వినియోగించుకోవాలని సీఎం తెలిపారు.ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా కమిషనర్ చర్యలు తీసుకోవాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచి పోకుండా టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులలో ప్రచారం కల్పించాలని, అదే విధంగా సన్న రకం దాన్యం గుర్తింపు పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు.బస్తాలలో నింపిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించే లా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని, ప్రతి రోజు పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు లో వచ్చే ఇబ్బందుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. రాష్ట్ర బార్డర్ల వద్ద పోలీసులు అప్రమత్తం కావాలని, ఇతర రాష్ట్ర ల నుంచి మన వద్దకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు.తాళ్ళు,తరుగు అంశం లో అవకతవకలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారులు ప్రతి రోజు కలెక్టర్ లతో కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షించాలని అన్నారు. సీఎంఓ అధికారుల సైతం నిరంతరం ధాన్యం కొనుగోలును పరిశీలించాలని, రెగ్యులర్ గా నివేదికలు అందించాలని అన్నారు. 11,062 టీచర్ల భర్తీ కోసం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి విజయవంతంగా పరీక్షలు నిర్వహించి 1:3 క్రింద 25,239 మందిని ఎంపిక చేసి ఫలితాలు ప్రకటించామని, ఇప్పటి వరకు 9090 మంది అభ్యర్థులు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ జరిగిందని అన్నారు. 2 రోజుల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, అక్టోబర్ 9 సాయంత్రం 4 గంటలకు ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేయాలని అన్నారు. దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి కావాలని, జిల్లా కలెక్టర్లు దినిని ప్రాధాన్యత అంశంగా పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. దొడ్డు రకం ధాన్యానికి ప్రపంచంలో డిమాండ్ తగ్గిపోతుందని, కేంద్ర ప్రభుత్వం కూడా కొనుగోలు తగ్గించిందని అన్నారు. ప్రజలకు అందించే రేషన్ బియ్యం అక్రమ రవాణా, దుర్వినియోగాలను అరికట్టేందుకు జనవరి నుంచి సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు.ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో తెలంగాణ వ్యాప్తంగా 60 శాతం మేర సన్న రకం ధాన్యం సాగు చేశారని, ప్రభుత్వం 91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా తో చర్యలు తీసుకుంటుందని, దాదాపు 47 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వడ్ల కొనుగోలు చేయబోతున్నామని అన్నారు. జిల్లా స్థాయిలో అవసరాల మేరకు నూతన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. మిల్లర్ల వద్ద ఎటువంటి ధాన్యం కోతలు జరగవద్దని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర గో డౌన్ లు సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా పౌరసరఫరాల అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు బిట్స్ ప్రైమరీ స్కూల్లో బతుకమ్మ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు అక్టోబర్ 3: ములుగు జిల్లా కేంద్రంలో, ఇట్స్ ప్రైమరీ స్కూల్ ప్రాంగణంలో, తెలంగాణ సాంప్రదాయమైన బతుకమ్మ సంబరాలను ముందస్తుగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ కవిత మేడం ఆధ్వర్యంలో, విద్యార్థినులు, ఉపాధ్యాయులు రక రకాల పూలతో బతకమ్మలను అలంకరించి, ఆట పాటలతో, నృత్యాలతో వేడుకలు ఘనంగా నిర్వహించుకు న్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, పాఠశాలలో ప్రతి పండుగను మత సామరస్యం లేకుండా నిర్వహిస్తామన్నారు. తెలంగాణ మహిళా మణుల తొమ్మిది రోజులపాటు ఆడి, పాడే ముఖ్య పండుగ అయినా సద్దుల బతుకమ్మ వేడుకలు పాఠశాలలో నిర్వహించామన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీలు సుష్మ స్వప్న, గీత, అస్మ, షాహిన్, భాగ్య లక్ష్మి, తాజ్ మున్నిసా, సోనియా, విజయ వాణి, తేజశ్రీ, సంధ్య ,మానస, సౌజన్య,శైలజ, దేవిశ్రీ, శ్రీ వాణి, అశ్విని, అనూష తదితరులు పాల్గొన్నారు.

## అత్తింటి వేధింపులు తట్టుకోలేక యువతి ఆత్మహత్య

ప్రజా గొంతుక అక్టోబర్ 3 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం ముకమామిడి గ్రామములో గూగుల్ రవి,హుసేని లా కుమార్తె రేణుక వయసు 23 సంవత్సరాలు.రేణుక కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం దంతల తండ గ్రామ నివాసి అయిన భూక్య లాల్ సింగ్,బుల్లిల కొడుకు భూక్య బాబూలాల్ తో 22 మే 2022 లో బంధువులు మరియు పెద్దల సమక్షంలో హిందూ సంప్రదాయం ప్రకారం వధువు ఇంటి వద్ద ముకమామిడి గ్రామంలోని వివాహం జరిపించారు.పెళ్లయిన సంవత్సరం నుండి ఇప్పటివరకు పిల్లలు పుట్టట్లేదని కారణంతో యువతి రేణుక భర్త,అత్త మామ లు కుటుంబ సభ్యులు మానసికంగా శారీరకంగా వేధిస్తుండడంతో మనస్థాపానికి గురై 27 సెప్టెంబర్ 2024 న ముకమామిడి గ్రామంలో పురుగుల మందు తాగి ఆస్పటల్ లో వైద్యం చేయిస్తూ ఉండగా 3 అక్టోబర్ 2024 న యువతి మరణించడం జరిగింది.రేణుక మరణంతో ముకమామిడి గ్రామంలో ఆ కుటుంబంలో సభ్యులు కన్నీరు మూన్నేరుతో శోకసముద్రంలో మునిగారు.వివాహ సమయంలో తన కూతురికి కట్నంగా 12 లక్షలు నగదు, 12 తులాల బంగారాన్ని ఇచ్చామని గత కొంతకాలం నుండి కూతురి భర్త లాల్ సింగ్ వాళ్ళ తల్లిదండ్రులు నా కూతురు నీ అనేక విధాలుగా చిత్రహింసలు వేధిస్తూ మానసికంగా శారీరకంగా హింసించడంతో మనస్థాపం చెంది పురుగుల మందు తాగి హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేస్తూ మరణించింది అని యువతి రేణుక తల్లి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఈనెల ఐదు లోపు దృవీకరణ పత్రాలు సమర్పించాలి: ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్

### టి.ఎస్. డీఎస్సీ 2023 కి ఎంపిక కాబడిన అభ్యర్థులకు శుభాకాంక్షలు.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు అక్టోబర్3: ఉపాధ్యాయ పోస్టులకు అర్హత పొందిన అభ్యర్థులు ఈనెల 5వ తేదీ లోగా వారి ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లాలో 192 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి డీఎస్సీ పరీక్షల ద్వారా 576 మంది అర్హత పొందారని వీరిలో 1:3 ప్రకారం పోస్టులను భర్తీ చేయడం జరుగుతుంది,1:3 నిష్పత్తిలో ఎంపిక కాబడినటు వంటి అభ్యర్థులకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మరియు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు ఐదవ తేదీ వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించబడుతుందను, అర్హత పొందిన వారికి త్వరలోనే అపార్ట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పూర్తి వివరాల కోసం జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని సంప్రదించాలని ఆ ప్రకటనలో కలెక్టర్ కోరారు.

## అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తాం,సొంత ఇంటి కలను నెరవేరుస్తాం::

## రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కే అనిల్ కుమార్.



ములుగు అక్టోబర్ 3: రానున్న కొద్ది కాలంలోనే జిల్లాలోని అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని, ఆయా శాఖల అధికారులు మంజూరైన రోడ్ల పనులను త్వరత గతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు మండలంలోని, జంగాలపల్లి క్రాస్ నుండి, ఎరుకల వాడ వరకు 80 లక్షల రూపాయల తో నిర్మించిన, రోడ్డు పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పంచాయతీ రాజ్, ఐటీడీఏ, ఆర్ అండ్ బి శాఖల ద్వారా దాదాపు 140 కోట్ల రూపాయలతో రోడ్డు పనులను చేపట్టడం జరుగు తుందని, 30 సంవత్సరాల గ్రామీణ ప్రాంతాల ప్రజల కల నెరవేరబోతున్నదని అన్నారు. ఆయా శాఖల అధికారులు చేపట్టిన రోడ్డు పనులను రెండు మూడు నెలల్లో పూర్తి చేసే విధంగా చొరవ చూపాలని, ఇటీవలనే 33 కోట్ల రూపాయలతో జంగాలపల్లి నుండి, అంకన్నగూడెం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధికి ఎక్కడంతో పాటు యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ, లక్నవరం సరస్సు లాంటి ప్రాంతాలకు జాతీయ రహదారితో అనుసంధానం చేస్తూ రోడ్డు వెడల్పు కార్యక్రమాలను చేపట్టబోతు న్నామని స్పష్టం చేశారు. అత్యవసర సమయంలో ప్రతి ఒక్కరికి రోడ్డుతో అవసరం ఉంటుందని దీనిని దృష్టిలో ఉంచుకొని రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ములుగు నియోజకవర్గానికి గతంలో 3 వేల 500 వందల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, నిరుపేదలకు అధిక మొత్తంలో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఉద్దేశంతో 5000 ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, రానున్న రోజులలో ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. త్వరలో నిరుపేదల కు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ పేరుతో నిర్మించే ఇంట్లో నిర్మాణ పనులను పూర్తిచేసి సొంత ఇంటి కలలు నెరవేరుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులుపాల్గొన్నారు.

## నూతన ఎస్సైని సన్మానించిన పలు పార్టీల యువ నాయకులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం




జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.కె హామీద్ ను బచ్చన్నపేటకేంద్రం నికి చెందిన పలు పార్టీల యువ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా సందీప్ ,షబ్బీర్ ,జావిద్ , జంగిటి సిద్ధులు, యాకం రెడ్డి ,సందీప్ గౌడ్, కొండా హరికృష్ణ పాల్గొన్నారు.



నారాయణపూర్ గ్రామంలో దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా
నూతన పట్టు వస్త్రాలు (9 రోజులకి ) సమర్పించిన
బచ్చన్నపేట మండల మాజీవైస్  ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**

# ఎస్సైని కలిసిన బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ కె హమీద్ నీ బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

